మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




రాజన్న సిరిసిల్ల | బుధవారం | 10.06.2026 | సంపుటి : 01 | సంచిక : 155 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | WEDNESDAY | 10.06.2026 | Volume : 01 | Issue : 155 | Pages : 12 | Cost : 2/-

## మహిళా సాధికారతకు
# మరో అడుగు
## మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ



- ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట
- వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
- మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
- వారి దెబ్బకే కొందరు ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు
- కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
- బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
- పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 9 :**మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి

మిగతా2లో...



## నైరుతి ఆగమనంతో
# పలకరించిన తొలకరి
### - హైదరాబాద్ నగరంలో ఉరుములతో భారీ వర్షం

**హైదరాబాద్,జూన్ 9 :** తొలకరి పలకరించింది. నైరుతి ప్రవేశంతో హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరంలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల

మిగతా2లో...

## బాసరలో విషాద ఘటన

- గోదావరిలోకి దిగి ముగ్గురు గల్లంతు
- హైదరాబాద్‌కు చెందిన అన్నదమ్ములుగా గుర్తింపు



**నిర్మల్,జూన్ 9 :** బాసరలో మంగళ వారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జ్ఞాన సరస్వతి

మిగతా2లో...

## దేశ ద్రోహులకు
# స్థానం లేదు

- భారత్ ధర్మసత్రం కాదు
- లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్



2లో

## ప్రజల సంక్షేమం కోసమే
# పనిచేస్తున్నాం

- ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని బిఆర్ఎస్ ఆలోచించలేదు
- ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు 76వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరలకు కొంటున్న ఘనత మాదే
- జనగామ జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్ 9 :** ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రివర్గం 18 గంటలు పనిచేస్తుంటే.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఏదో ఒక అభాండం వేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే అంతా ఖాళీ చేసిపోయారని మండిపడ్డారు.

మిగతా2లో...

## ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం
# తిరకాసు

- మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా...
- 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు
- హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి
- ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహిత విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్‌ఏ
- మీడియా సమావేంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూన్ 9 :** తెలం గాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాల యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో

మిగతా2లో...

## పదేళ్ల బిఆర్ఎస్‌లో
# అభివృద్ధి శూన్యం

### పేదల ఆశలు నెరేవరుస్తున్న ప్రజా ప్రభుత్వం
### అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పొంగులేటి



**భద్రాద్రి,జూన్ 9 :** గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి ఆత్మగౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అందులో కేవలం అశ్వారావుపేట నియోజకవర్గానికే నాలుగు వేల ఇళ్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. చివరి పేదవాడి వరకూ లబ్ధి చేకూరుస్తామని చెప్తూ,

మిగతా2లో...



## ధాన్యం కొనుగోళ్లలో
# ప్రభుత్వం విఫలం

### మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు

**భువనగిరి,జూన్ 9 :** తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ ఇస్తుందని స్పష్టంచేశారు. దేశవ్యాప్త ధాన్యం సేకరణలో దాదాపు

మిగతా2లో...

# కాంగ్రెస్‌కు ఊహించని షాక్

### - మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ

- అఫిడవిట్‌లో వివరాలు దాచారన్న కారణంతో తిరస్కరణ
- బిజెపి అడుగడుగునా ఓట్ చోరీకి పాల్పడుతోందన్న కాంగ్రెస్
- ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి



**భోపాల్,జూన్ 9 :** రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి భారీ ఝలక్ తగిలింది. ఆ పార్టీ తరఫున సీనియర్ నాయకు రాలు మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్‌ను ఈసీ తిరస్కరించింది. ఆమె మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేషన్ వేశారు. మీనాక్షి నటరాజన్‌పై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఆమె తన ఆస్తుల వివరాల్ని సరిగ్గా వెల్లడించలేదని, అలాగే, తనపై తెలంగాణలో దాఖలైన క్రిమినల్ కేసు వివరాల్ని కూడా నామినేషన్‌లో పేర్కో లేదని బీజేపీ ఫిర్యాదు చేసింది. నామినేషన్ పరిశీలన సందర్భంగా

మిగతా2లో...

# బాసరలో విషాద ఘటన

(మొదటి పేజీ తరువాయి)

అమ్మవారి ఆలయానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమావదశాత్తూ గోదావరి నదిలో గల్లంతయ్యారు. హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్‌కు చెందిన ఓ కుటుంబం.. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వెళ్లారు. అయితే, దర్శనానికి ముందు పుణ్యస్నానాలు ఆచరించేందుకు కుటుంబ సభ్యులు గోదావరి నదిలోకి దిగారు. లోతును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో బాధిత కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. కాగా, గల్లంతైన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31) అన్నదమ్ములుగా తెలుస్తోంది. ఈ ప్రమాదాన్ని గమనించిన గజ ఈతగాళ్లు.. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్నదమ్ములు ముగ్గురు నీటిలో మునిగిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారిని సురక్షితంగా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి బయలుదేరారు.

# దేశ ద్రోహులకు స్థానం లేదు

**లక్నో,జూన్ 9 :**దేశ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వాసం లేని వారికి భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. లఖ్‌నవూలో మంగళవారంనాడు జరిగిన శ్రీరామకథా మహోత్సవం ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ, శ్రీరాముని ఆదర్శాలు యావద్దేశాన్ని ఏకం చేస్తున్నాయని చెప్పారు. 'భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదు. దేశ సంస్కృతి, వారసత్వం, విలువలను గౌరవించే వాళ్లు మాత్రమే ఇక్కడ గౌరవప్రదంగా జీవించవచ్చు. భారతదేశ స్ఫూర్తి, సంప్రదాయాలను అంగీకరించని వాళ్లకి ఇక్కడ స్థానం లేదు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రామాయణ కాలానికి, నవీన భారతానికి మధ్య సారూప్యాన్ని వివరిస్తూ, దుష్టశక్తులు అధికారంలో ఉన్నప్పుడల్లా రాక్షసరాజు రావణాసురిడి కాలంలో ఏవిధంగా దుష్టశిక్షణ జరిగిందో అదే పునరావృత మవుతుందని అన్నారు. ÷శంలోని జనాభా మార్పు కోసం జరుగుతున్న కుట్రలో భాగమే 'లవ్ జిహాద్' అని యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. రామాయణ కాలంలో కూడా ఖాళీగా ఉన్న భూములను మారీచుడు, ఖరదూషణాది రాక్షసులు దురాక్రమణ చేసేవారని, ల్యాండ్ జిహాద్‌కు పాల్పడేవారని అన్నారు. ప్రతి యుగంలోనే దుష్టశక్తులు ఉంటాయని, అయితే సత్యం, మతం పరిరక్షణకు శ్రీరాముడు ఏవిధంగా పాటుపడ్డారో అందరూ తెలుసుకుని కర్తవ్యబద్ధులుకావాలని, అంతా ఐక్యంగా నిలవాలని అన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

భూమి లేని పేద ఆడబిడ్డల కోసం ఐదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నాడు కేవలం పింక్ కలర్ పార్టీ వారికి మాత్రమే అందిన లబ్ది, నేడు ప్రతి పేదవాడికి చేరుతోందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో మార్పుల గురించి ప్రస్తావిస్తూ అశ్వారావుపేటలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ కులమతాలకు, పేద ధనిక తారతమ్యం లేకుండా సుమారు 2300 మంది విద్యార్థులు చదువుకుంటారని చెప్పారు. దీనితో పాటు త్వరలోనే ఇక్కడ అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అశ్వారావుపేటకు వంద పడకల ఆసుపత్రిని, నర్సింగ్ కాలేజీని మంజూరు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. స్థానికంగా కొమురం భీమ్ అర్బన్ పార్క్ ప్రారంభం, పూసుకుంట కొండ రెడ్ల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ పేదవాడి ప్రభుత్వమని, భవిష్యత్తులో ప్రజలందరి ఆకాంక్షలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఊహించని షాక్

(మొదటి పేజీ తరువాయి)

మీనాక్షి నామినేషన్ తిరస్కరిస్తున్నట్లు ఈసీ ప్రకటించింది. మీనాక్షి నామినేషన్ కోల్పోవడంతో ఈ రాజ్యసభ సీటు బీజేపీ వశం కానుంది. ఆ పార్టీ తరఫున నామినేషన్ వేసిన మహేశ్ కేవత్ రాజ్యసభకు ఎన్నిక కానున్నారు. దీంతో బీజేపీకి విజయం దక్కితే, కాంగ్రెస్ ఒక సీటు కోల్పోనుంది. తన నామినేషన్ తిరస్కరణకు గురికావడంపై మీనాక్షి స్పందించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థల మీద బీజేపీ దాడిచేస్తోందన్నారు. సరైన బలం లేని చోట బీజేపీ అభ్యర్థిని నిలపడంలోనే ఆ పార్టీ వైఖరి, విధానం అర్థమవుతోందని ఆమె విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఇతర ఎన్నికల్లాగే, రాజ్యసభ ఎన్నికల్ని కూడా బీజేపీ ప్రభావితం చేస్తోందన్నారు. ఇది ఒక రాజ్యసభ సీటుకు సంబంధించిన అంశం కాదని, భారత ప్రజాస్వామ్యానికి సంబంధించిన అంశమని ఆమె వ్యాఖ్యానించారు.మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంపై తెలంగాణ సీఎం రేవంత్ స్పందించారు. ఇది కేంద్రం కుట్ర అని అభివర్ణించారు. మొన్న ఓటు చోరీ, ఇప్పుడు సీటు చోరీ అంటూ రేవంత్ అన్నారు. తెలంగాణలో మీనాక్షిపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని ఆయన తెలిపారు. ఈసీ నిర్ణయంపై చట్టపరంగా పోరాడుతామని, కోర్టులో కేసు వేస్తామన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పు దారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు.పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టంచేశారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు.

# దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### - తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికుల దుర్మరణం



**హైదరాబాద్,జూన్ 9 :**దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మినీ బస్సు, ట్రక్కు ఢీ కొన్న ఘటనలో తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికులతో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే..దుబాయ్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఎమిరేట్స్ రోడ్డుపై సోమవారం వేగంగా వస్తున్న మినీబస్సు ట్రక్కును ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు హాస్పిటల్‌కు తరలించారు. మృతులను జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలానికి చెందిన అబ్దుల్ రఫీక్, కొడిమ్యాల మండలానికి చెందిన సయ్యద్ సలీం, మల్యాల మండలానికి చెందిన గజుల తిరుపతిగా గుర్తించారు. గాయపడిన వారిలో హైదరాబాద్ నగరానికి చెందిన మహమ్మద్ సయాద్ కూడా ఉన్నాడు. వీరందరూ షార్జా కేంద్రంగా పని చేస్తున్న అల్యూమినియం గ్లాస్, డోర్ ఫ్రేమ్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న భారత కాన్సులేట్ అధికారులు బాధితులను పరామర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహిళా సాధికారతకు మరో అడుగు

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్నీ కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటు న్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించ లేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టు కున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహి ళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10, 500 కోట్లు చెల్లించాం' అన్నారు. అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తిపు ఉంది. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుంది. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మేం పరిపాలన చేస్తు న్నాం. అంబానీ, ఆదానీలకు పోటీగా పెట్రోల్ బంకు లు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తు న్నారు. త్వరలోనే మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని అన్నారు.

# నైరుతి ఆగమనంతో పలకరించిన తొలకరి

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రతకు రామ్‌నగర్‌లోని వీఎస్టీ రోడ్డులో భారీ వృక్షం నేలకొరిగింది. అలాగే, హైదర్‌గూడలోనూ ఓ భారీ వృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు చేరింది. ముషీరాబాద్‌లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. భాగ్యనగరంలో భారీ వర్షం కురుస్తోండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సిటీలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా లోతట్టు కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లలో నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, టోలీచౌకి, ఫిలింనగర్, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా సాగుతుండగా, కొన్ని చోట్ల ట్రాఫిక్ జాం అయింది. కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రజలు వర్షం కారణంగా ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అధికారులు మరికొన్ని గంటల పాటు నగరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు, నీటితో నిండిన ప్రాంతాల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల ప్రభావంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణలో బుధవారం కూడా పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో నేడు అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ అధికారులు.. కామారెడ్డిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, బుధవారం వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారన్నారు. పేదలకు చెందాల్సిన సొమ్మును బీఆర్ఎస్ దోచుకుందని ఆరోపించారు. మంగళవారం నాడు జిల్లాలోని చిల్పూర్ మండలం పల్లగుట్టలో పర్యటించిన భట్టి.. 33/11కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమం ఆపడం లేదని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 76 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ శక్తుల దయాదక్షిణ్యాల కోసం రైతులు ఎదురు చూసేలా కేంద్రం చేస్తోందని విమర్శించారు. ఏ రాష్ట్రంలోనూ వడ్ల కొనుగోళ్లు జరగడం లేదన్నారు. తాము మొక్కజొన్నలు కూడా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇచ్చింది కానీ డిస్కమ్‌లకు డబ్బులు చెల్లించలేదన్నారు. కానీ ఇప్పుడు డిస్కమ్‌లకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా నేను, సీఎం ఇక్కడి ప్రజలకు హామీలు ఇచ్చాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం' అని భట్టి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును బీఆర్ఎస్ గాలికి వదిలేసిందని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటున్నామన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఒకప్పుడు వలసల ప్రాంతమని.. కానీ ఇప్పుడు అభివృద్ధి జరుగుతోందన్నారు. రఘునాథపల్లిలో 230×ªV సబ్ స్టేషన్ ఏర్పాటును పరిశీలిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తడిచిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. 72 లక్షల టన్నుల ధాన్యం సేకరించి రూ.14వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదు? రాష్ట్రం సేకరించిన మొక్కజొన్నను కూడా కేంద్రం కొనుగోలు చేయాలి. 30 లక్షల పంపుసెట్ల విద్యుత్తు బిల్లులు రూ.14వేల కోట్లు డిస్కమ్‌లకు చెల్లిస్తున్నాం. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు రూ.5వేల కోట్లు చెల్లిస్తున్నాం. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నాం. దేవాదుల ప్రాజెక్టును గత ప్రభుత్వం గాలికొదిలేసింది. దేవాదులకు నిధులు మంజూరుతో పనులు వేగంగా సాగుతున్నందున ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తాం.

# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

(మొదటి పేజీ తరువాయి)

ఇష్ఠాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు.ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రోక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ ఆబద్దాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు.8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు.

భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు.తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ పక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎస్ఏ స్పష్టం చేసిందన్నారు.

దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు.

రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు.

# దామచర్ల వద్ద ఘోర ప్రమాదం

### - రెండు టూ వీలర్లు ఢీకొని ముగ్గురు దుర్మరణం

**నల్లగొండ,జూన్ 9 :**నల్లగొండ జిల్లా దామరచర్ల లారీ యార్డ్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు మృతిచెందారు. మృతులను వాడపల్లికి చెందిన బత్తుల ధనుంజయరావు(43), ఉప్పుతల నరసింహారావు(38), దాచేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన డెక్క వెంకటేశ్(25)గా పోలీసులు గుర్తించారు. స్థానికంగా ఉన్న ఓ సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేసేందుకు ధనుంజయరావు, నరసింహారావు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. వారిద్దరూ దామరచర్ల లారీ యార్డ్ వద్దకు రాగానే.. బైక్‌పై వేగంగా వచ్చిన వెంకటేశ్(25) అనే యువకుడు వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ధనుంజయరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన నరసింహారావు, వెంకటేశ్‌ని హుటాహుటిన మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. కాగా, వెంకటేశ్ చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. మరోవైపు మెరుగైన చికిత్స కోసం నరసింహారావును నల్లగొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయాడు. ఒకే ప్రమాదంలో ముగ్గురు మృతిచెందడంతో దామరచర్ల మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# కొత్త పెన్షన్ల మంజూరు ప్రకటనలకే పరిమితమా?

**● ప్రభుత్వం వైపు నుంచి నిర్దిష్టమైన తేదీ ఏది?**

**మంథని నియోగవర్గం, జూన్ 9, ప్రజావాణి:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తామని పదేపదే ప్రకటిస్తున్నప్పటికీ, కొత్త పెన్షన్ల మంజూరు మాత్రం ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు తదితర వర్గాలకు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని పలుమార్లు ప్రకటించినప్పటికీ, చాలా ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎదురుచూపులకే పరిమితమవుతున్నారు.గ్రామాలు, పట్టణాల్లో వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, అర్హతలు నిర్ధారించినప్పటికీ మంజూరు ప్రక్రియ వేగం పుంజుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రకటనలు వస్తున్నప్పటికీ, వాటి అమలులో స్పష్టత లేకపోవడం, కాలపరిమితిపై అధికారిక సమాచారం అందకపోవడం వల్ల లబ్ధిదారుల్లో అనిశ్చితి నెలకొంది.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు అందేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రకటనలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో అమలు వేగవంతమైతేనే పేదలు, వృద్ధులు, నిరుపేద వర్గాలకు నిజమైన సామాజిక భద్రత కల్పించినట్లవుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




**ప్రభుత్వం నికార్సైన తేదీని ప్రకటించాలి: ప్రజాసంఘాలు**

2023 డిసెంబర్ నెలలో జరిగిన ప్రజాపాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న 11రకాల చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూ చేసుకున్నారని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. 2026 ఫిబ్రవరి నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కొత్తగా 2 లక్షల మందికి చేయూత పెన్షన్స్ జూన్ 2 నాడు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన వలన లక్షలాది మంది చేయూత పెన్షన్స్ కోసం దరఖాస్తులు చేసుకునేందుకు మీ సేవా కార్యాలయల నుండి సర్టిఫికెట్స్ తీసుకుని దరఖాస్తూ చేసుకున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న అమలు చేస్తామని చెప్పిన కొత్త పెన్షన్స్



ఎందుకు మంజూరు చేయలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం చర్యలు తీసుకోవాలని లేని యెడల ఉద్యమం తప్పదని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త పెన్షన్స్ పంపిణి కోసం వెంటనే తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన డీవీఎంసీ మెంబర్ పంబల్ల దుర్గ ప్రసాద్



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 09సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లాలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని డీవీఎంసీ సభ్యుడు పంబల్ల దుర్గ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై ఆయనతో సవివరంగా చర్చించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రత్యేకంగా దృష్టి ఉంచాలని ఈ భేటీలో అభ్యర్థించినట్లు అలాగే నియోజకవర్గ స్థాయిలో ఉన్న వివిధ అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# నల్లబెల్లి మండల 'ఎస్సీ సెల్' అధ్యక్షుడిగా పరికి పవన్ ఏకగ్రీవ ఎన్నిక



**నల్లబెల్లి, జూన్ 9 ప్రజావాణి :** నల్లబెల్లి మండల ఎస్సీ సెల్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్ అధ్యక్షతన ఈ నియామక ప్రక్రియ నిర్వహించారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నల్లబెల్లి కేంద్రానికి చెందిన పరికి పవన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు గంధం కుమార్, నత్తి చిరంజీవి, కానుగంటి రాజు.ప్రధాన కార్యదర్శి కలకోటి స్వామి.కార్యదర్శులు ఎర్ర శివ, ములుగు సుభాష్.కోశాధికారి. జిల్లా కమిటీ ప్రతినిధులుగా దండెం రవీందర్, బోట్ల నరేష్, బాడిశ కుమారస్వామి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, దళిత సంక్షేమానికి శ్రేణులు ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ఎర్రబెల్లి రఘుపతిరావు. పురుషోత్తం సురేష్. మాసం పెల్లి అఖిల్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం పదేళ్లు గడచిన సందర్భంగా అవగాహన కల్పించిన

**● డాక్టర్ స్రవంతి పి హెచ్ సి చించోడు.**
**● జె.శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్**

**షాద్ నగర్ ప్రజా వాణి జూన్ 09:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడులో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం మన భారతదేశంలో ప్రారంభించి ఈరోజుకు 10 సంవత్సరముల నిండిన సందర్భంగా, చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి గారు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం కు వచ్చిన గర్భవతులకు , ప్రతినెల 9వ తారీకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో, గర్భవతులకు అందించే సేవల గురించి వివరంగా తెలియజేశారు. ప్రతి నెల 9వ తేదీన ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీలకు అన్ని రకాల పరీక్షలు , ఫ్రీ ఆ సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. పి హెచ్ సి యు అందించే సేవలు హైరిస్క్ గర్భిణీల వ్యక్తిగత పర్యవేక్షణ గురించి , సురక్షిత ప్రసవం యొక్క పాలో అప్ గురించి, గర్భిణీలకు 102



వాహనం ద్వారా అందే ఉచిత రవాణా సౌకర్యం గురించి, సురక్షిత ప్రసవం కోసం సమీప ఫస్ట్ రిఫరల్ యూనిట్ గురించి, అధిక ప్రమాద గర్భధారణల గుర్తింపు గురించి, ప్రభుత్వాసుపత్రుల కాన్పుల గురించి, ప్రభుత్వాసుపత్రిలో ఇచ్చే వ్యాక్సిన్ ల గురించి, గర్భిణీ స్త్రీలకు అందించే ఐ ఎఫ్ ఏ మాత్రల గురించి, ప్రత్యేక గర్భిణీ సేవలను ఉచితంగా అందిస్తున్నామని డాక్టర్ స్రవంతి గారు గర్భవతులకు తెలియజేశారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు మాట్లాడుతూ స్త్రీలు గర్భం దాల్చిన మూడు నెలల్లోపు ఏ.ఎన్.ఎమ్ ల దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని, గర్భవతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారందరికీ వెంటనే మూత్ర పరీక్షలు , రక్తం పరీక్షలు, బీ.పీ పరీక్షలు, థైరాయిడ్ పరీక్ష మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి తగిన చికిత్స ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తారని జె.శ్రీనివాసులు తెలియజేశారు.గర్భవతులు అందరూ కూడా మంచి పోషకాహారము అనగా తాజా ఆకుకూరలు, తాజా కూరగాయలు, ఉడకబెట్టిన గుడ్లు, తాజా పండ్లు, పాలు ఆహారంలో భాగంగా తీసుకోవాలని జె.శ్రీనివాసులు చెప్పారు. ప్రతి గర్భిణి స్త్రీ ప్రతినెల తప్పకుండా చెకప్ లు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, ఎం ఎల్ హెచ్ పి వైద్య అధికారి డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, డీ.ఈ.వో విజయ, ఏ.ఎన్.ఎమ్.లు మధువాణి, అనురాధ మరియు ఆశలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఆత్మీయ పరామర్శ

**● మలిదశ ఉద్యమకారులు వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ నీలా హేమ్లా నాయక్**



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 9** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామానికి చెందిన గుగులోతు హాంజీ నాయక్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని అపెక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందిన బాధిత కుటుంబ సభ్యులకు మలిదశ ఉద్యమకారులు వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను బ్రెడ్లు పండ్లు అందజేసి పరామర్శించారు ఎటువంటి అనారోగ్య కారణాలు వచ్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించి శాస్త్రచికిత్సలు చేయించుకోవాలని ఎండలు విపరీతంగా ఉండటం వలన వడదెబ్బ ఇతర కారణాలవల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ వెంకట్రాశీ నాయక్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ సామాజిక సేవాకర్త నరేందర్ నాయక్ గ్రామ పెద్దలు పులియ నాయక్ నెహ్రూ నాయక్ పాల రవీందర్ బచ్చలకూరి కోటయ్య కరుణాకర్ నాయక్ వీర్ల నాయక్ శ్రీరంగం బాలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కిన్నెర పర్యాటకులకు కొత్త అనుభూతి

**● సీఎం చేతుల మీదుగా వర్చువల్ గా సఫారీ ప్రారంభం**

**హాజరుకానున్న జిల్లా ప్రజా ప్రతినిధులు:** భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జూన్ 09): తెలంగాణ వ్యా ప్తంగా పర్యాటకులను ఆకర్షించే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసాని పర్యాటక కేంద్రం పర్యాటకులకు కొత్త అనుభూతిని కల్పించేందుకు అటవీశాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కిన్నెరసాని అభయారణ్యంలోని 8కిలోమీటర్ల మేర పర్యాటకులు ప్రకృతి అందాలను వీక్షించేందుకు 45లక్షల వ్యయంతో 3 సఫారీలను ఏర్పాటు చేసింది. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ సఫారీలను ప్రారంభించేందుకు అటవీశాఖ అధికారులు రంగం సిద్ధంచేశారు. వాస్తవానికి మంగళవారమే ఈ కార్యక్రమం జరగాల్సి ఉండగా సీఎం మరో ప్రోగ్రాంలో బిజీగా ఉండటంతో బుధవారం లేదా ఈనెల 13వ తేదీన దీనిని ప్రారంభించే అవకాశం ఉందని ఫారెస్ట్




డివిజనల్ అధికారి బి.బాబు తెలిపారు. కిన్నెరసాని పర్యాటక కేంద్రంలో సఫారీపై ప్రయాణించడం మూలంగా పర్యాటకులు ప్రత్యక్షంగా దగ్గర నుంచి జంతువులను చూసే అవకాశం ఉంటుంది. మూడు సఫారీలకు ముగ్గురు గైడ్ లతోపాటు వాచర్లను వినియోగించనున్నట్లు ఎఫ్డీఓ తెలిపారు. ఎంతోకాలంగా



కిన్నెరసాని అభయారణ్యంలో సంచరించాలనే పర్యాటకుల కోరిక త్వరలోనే నెర వేరనున్నది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి తోపాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, అటవీ శాఖ జిల్లా అధికారులు పాల్గొననున్నట్లు ఎఫ్డీఓ తెలిపారు.

# చేప ప్రసాదం పంపిణీ చేసిన యువజన నాయకుడు వర్కల శివకిశోర్ గౌడ్





**మేడిపల్లి జూన్ 09( మన ప్రజావాణి)** ప్రతి సంవత్సరం మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆస్తమా ఇతర శ్వాసకోశ వ్యాధిగ్రస్తులకు చేప మందు ప్రసాదం పంపిణీ చేసిన యువజన నాయకుడు వర్కల శివకిశోర్ గౌడ్.ఈ సాంప్రదాయ వైద్యం 180 ఏళ్లకు పైగా కొనసాగుతోంది. మృగశిర కార్తె ప్రవేశాన్ని పురస్కరించుకుని బత్తిన కుటుంబ సభ్యులు చేప ప్రసాదం పంపిణీ చేస్తారు.ఈ పంపిణీ లో గత 14 సంవత్సరాలుగా వర్కల శివకిశోర్ గౌడ్ పాల్గొని చేప మందు ప్రసాదం ఉబ్బసం వ్యాధి గ్రహస్తులకు పంపిణీ చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**■ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి**
**■ పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది**
**■ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 09** కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 66 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.66,07,656 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన విజయరమణరావుకు స్థానిక తహసీల్దార్ రాముడు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు.అనంతరం విజయరమణరావు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించి మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని తెలిపారు.మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను





మంజూరు చేసిన ప్రభుత్వం, రెండో విడతలో మరో 2,000 ఇళ్లను కేటాయించేందుకు నిర్ణయం తీసుకుందని చెప్పారు. గ్రామాల జనాభా ప్రాతిపదికన అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.మృగశిర కార్తె ప్రారంభమైన నేపథ్యంలో రైతులు ఆలస్యం చేయకుండా నార్లు వేయాలని, 105 రోజుల్లో పంట చేతికొచ్చే వరి రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఆలస్యంగా సాగు చేస్తే దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.వరి సాగుతో పాటు పత్తి, మొక్కజొన్న, కందులు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. ఈ పంటలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, మద్దతు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా, రైతులకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మబోరని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, ఎంపీడీవో దివ్య దర్శన్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సదయ్య, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భానోతు రాంధాని పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జీఎస్సార్...





**రేగొండ మండలం,జూన్09 (ప్రజావాణి):-** ఈరోజు మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం రామన్నగూడెం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త భానోతు రాంధాని గారు సోమవారం అర్ధరాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు.ఈ విషాదకర వార్త తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం రామన్నగూడెం తండాకు చేరుకుని భానోతు రాంధాని పార్థీవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రాంధాని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్, వారి మరణం పార్టీకి మరియు గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ,వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని భానోతు రాంధాని కి నివాళులర్పించారు.

# నరేష్ స్మారకార్థం మానసిక దివ్యాంగుల పాఠశాలకు బియ్యం, పండ్ల విరాళం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 9:** పెద్దపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డుకు చెందిన గుడికందుల నరేష్ 11వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారకార్థం కుటుంబ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ తల్లిదండ్రులు గుడికందుల శ్రీనివాస్, గట్టమ్మ దంపతులు పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలకు 25 కిలోల బియ్యం, మామిడి పండ్లు, అరటిపండ్లు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, గుడికందుల నరేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే ఆయన తల్లిదండ్రులకు భగవంతుడు మానసిక ధైర్యం, గుండె నిబ్బరం ప్రసాదించాలని ఆకాంక్షించారు. గత 11 సంవత్సరాలుగా తమ కుమారుని జ్ఞాపకార్థం బియ్యం, నిత్యావసర వస్తువులు, పండ్లు, కూరగాయలు తదితర వస్తువులను వివిధ సేవా సంస్థలకు అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడికందుల ఓదెమ్మ, గుడికందుల వెంకటేష్, సందీప్, సంతోష్, శ్రీవిజ్ఞ, అట్టే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో భారీ నష్టం.

- తృటిలో తప్పిన ప్రాణాపాయం.





**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 9.** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ లో సోమవారం రాత్రి పిడుగుపాటుతో ఇల్లు ముందటి వేసిన రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఎటువంటి గాయాలు కానీ ప్రాణనాష్టం కానీ జరగకపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం రాత్రి మెరుపులతో పాటు ఉరుములు వర్షం రావడం జరిగింది. అదే సమయంలో బాపూజీ నగర్ లోని సాయిబాబా మందిరం పక్కన గల ఆర్.ఎం.పి డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ ఇంటి ముందరగల రేకుల షెడ్డు పై ఒకేసారి పిడుగు పడటంతో రేకుల పూర్తిగా ధ్వంసం అయ్యి కింద పడిపోయాయి. రేకుల షెడ్డు కింద ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి అలాగే రెండు కూలర్లు పూర్తిగా పగిలిపోయాయి. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. సంఘటన స్థలానికి తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడీవో సాదినేని ప్రియాంక ఆర్ ఐ స్రవంతిలు వెళ్లి పరిశీలించారు. తనకు నష్టపరిహారం ప్రభుత్వపరంగా ఇప్పించాలని స్థానిక తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడీవో సాదినేని ప్రియాంకలను కోరారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

# పేద మధ్య తరగతి కుటుంబాలకు అండా కల్లూరి రేణుక -రాజు

- నూతన వధువుకు 50 కిలోల బియ్యం అందజేత



**సిరిసిల్ల /ప్రజావాణి** సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్యనగర్ సిక్‌వాడకు చెందిన లాకెన్ సింగ్ -- లక్ష్మికౌర్ దంపతుల కుమార్తె గీత వివాహ సందర్భంగా 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రేణుక--రాజు 50 కిలోల బియ్యాన్ని అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే కల్లూరి రేణుక--రాజు అందించిన సహాయానికి వధువు కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కోడూరి మల్లేశం, అడిగొప్పుల దేవదాస్, కొండి రాజు, మేర్గ భూమయ్యతో పాటు వధువు బంధువులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు కు స్థలం కేటాయించండి

- తహశీల్దార్ కు వినతి పత్రం
- గ్రామ సర్పంచ్ పావని చెన్నయ్య
- సానుకూలంగా స్పందించిన తహశీల్దార్



**షాబాద్, //జూన్ 09( ప్రజావాణి)** షాబాద్ మండలంలోని సీతారాం పూర్ గ్రామంలో డంపింగ్ యార్డు కు స్థలం అందించాలని స్థానిక మండల తహశీల్దార్ ఎం డి అన్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పావని చెన్నయ్య మాట్లాడుతూ...గత కొన్ని నెలలుగా గ్రామంలోని చెత్త, ఇతర వ్యర్థాలను పారబోయటానికి ఎలాంటి స్థలం లేదని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సీతారాం పూర్ గ్రామంలోని పెరుమల కుంట అనే స్థలాన్ని కేటాయించాలని కోరారు. దీనికి తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు విజయ లక్ష్మి రెడ్డి, కాలమ్మ, గ్రామస్తులు ఏకాంబరం రెడ్డి, ఆంజనేయులు, రాజు, మణి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జూన్ 09):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలంలోని కట్కూరు, వీరభద్రునిగుంపు, పట్వారిగూడెం, మద్దులగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. పట్వారిగూడెం గ్రామంలో రాజుపల్లి గ్రామానికి చెందిన 38 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం రూ.2.22 కోట్ల వ్యయంతో పట్వారిగూడెం ఆర్‌డబీ రోడ్డు నుండి పాకలగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.1.93 కోట్లతో మొద్దులగూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి రెడ్డాలపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మామిళ్లవారిగూడెం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కేవలం తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 4,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 99 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతాలైన పూసుకుంటలో, కొండరెడ్లు, గుత్తి కోయలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా పేదల సొంతింటికలను ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, ఏటీసి కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో స్థల సమస్య ఉన్నప్పటికీ ఐదు ఎకరాల్లో గ్రౌండ్ ప్లస్ త్రీ విధానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి స్థలం లేని పేదలకు అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించనున్నాయని తెలిపారు. అత్యాధునిక తరగతి గదులు, హాస్టళ్లు, క్రీడా ప్రాంగణాలు, లైబ్రరీలు, ఇతర సౌకర్యాలతో ఈ పాఠశాలలు నిర్మించబడుతున్నాయని చెప్పారు. ఈ పాఠశాలలు అందుబాటులోకి వస్తే ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటకు మడమ తిప్పకుండ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 129 ఎకరాల్లో కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వం చొరవతో 911 సర్వే నంబర్ పరిధిలో సర్వే పూర్తి అయిందని, 152 సర్వే నంబర్ పరిధిలో జాయింట్ సర్వే నిర్వహించాలని మంత్రిని కోరారు. దొంతికుంట చెరువు ఆధునికీకరణకు రూ.5.70 కోట్లతో పనులు చేపడుతున్నామని, పూసుకుంట వంటి గిరిజన ప్రాంతాల్లో 100 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, క్రీడా ప్రాంగణాలు, హాస్టల్ వసతులు, కిచెన్, డైనింగ్ హాల్, లైబ్రరీ వంటి అన్ని సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అన్ని శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అశ్వారావుపేట నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, అశ్వారావుపేట మునిసిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మకమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, నిర్మాణ శాఖ పిడి సావేరామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# రాబోయే 3 రోజుల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత తీవ్రత: పోరుమామిళ్లలో హీట్‌స్ట్రోక్ ప్రమాదం

**పోరుమామిళ్ల జూన్ 09 ప్రజావాణి** పోరుమామిళ్ల మండలంలో మూడు రోజులు పాటు పోరుమామిళ్లలో నిప్పుల కొలిమి: 43 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు, తీవ్ర వడదెబ్బ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ అత్యవసర ఆదేశం మూడు రోజుల పాటు ఎండల తీవ్రత విపరీతంగా పెరగనుందని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రస్తుతం ఎండలు మునుపెన్నడూ లేని విధంగా నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయని, ఉష్ణోగ్రతలు ఏకంగా 41.5 డిగ్రీల నుండి 43 డిగ్రీల వరకు నమోదయ్యే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో తీవ్రమైన వడదెబ్బ (హీట్ వేవ్) వీచే అవకాశం ఉన్నందున, ప్రజలు నిర్లక్ష్యం వీడి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉదయం 10 దాటితే ఇళ్లకే పరిమితం కావాలి: భానుడి భగభగలకు మనుషులే కాకుండా పశుపక్షాదులు కూడా అల్లాడిపోయే పరిస్థితి కనిపిస్తోందని ఎమ్మార్వో ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటల నుంచే సూర్యుడు ప్రతాపం చూపిస్తున్నాడని, మధ్యాహ్నం వేళల్లో బయటకు రావడం అంటే ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే అవుతుందని హెచ్చరించారు. అత్యవసర పనులు, వైద్య సేవలు ఉంటే తప్ప సాధారణ ప్రజలెవ్వరూ రోడ్లపైకి రావద్దని ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు మరియు దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని స్పష్టం



చేశారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ముప్పు --జాగ్రత్తలు తప్పనిసరి: వడదెబ్బ అనేది ప్రాణాంతకమైనదని, దీనిని ఎవరూ తేలికగా తీసుకోవద్దని తహసీల్దార్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఈ క్రింది జాగ్రత్తలను ఖచ్చితంగా పాటించాలని కోరారు: ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి: దాహం వేసే వరకు ఆగకుండా నిరంతరం మంచినీరు తాగుతూ ఉండాలి. ఓఆర్ఎస్, చలవచేసే పానీయాలు: శరీరంలో లవణాల శాతం తగ్గకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ (ORS) ద్రావణం, కొబ్బరిబొండాలు, నిమ్మరసం, మజ్జిగ మరియు రాగి జావ వంటివి ఎక్కువగా తీసుకోవాలి. సురక్షిత దుస్తులు: కాటన్ (నూలు) దుస్తులను మాత్రమే ధరించాలి. బయటకు వెళ్లాల్సి వస్తే తలకు కాటన్ గుడ్డ లేదా టోపీ, గొడుగు, మరియు నల్లటి అద్దాలు (సన్‌గ్లాసెస్) తప్పనిసరిగా వాడాలి. కాళ్లకు చెప్పులు లేకుండా బయటకు నడవకూడదు. ఆహార నియమాలు: మసాలాలు, వేపుళ్లు, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పూర్తిగా దూరం పెట్టాలి. త్వరగా జీర్ణమయ్యే ఆహారం మరియు నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయలు, కీరదోస వంటి పండ్లను తీసుకోవాలి. ఉపాధి హామీ కూలీలకు సూచనలు: ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు తమ పనులను ఉదయాన్నే త్వరగా ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలి. అధికార యంత్రాంగం అప్రమత్తం: మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ప్రాఆకే), సచివాలయాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో వడదెబ్బ బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని రకాల మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఎవరికైనా విపరీతమైన జ్వరం, తలతిరగడం, వాంతులు, అలసట వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రజల ప్రాణరక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, రాగల మూడు రోజులు అధికార యంత్రాంగం ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించి, ఈ విపత్కర ఎండల నుండి మిమ్మల్ని, మీ కుటుంబాలను కాపాడుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ ఈ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# విద్యా సంస్థల దోపిడీ అరికట్టాలి: ఏబీవీపీ డిమాండ్

- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి -
- గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలి -- పాఠ్యపుస్తకాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 9:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)కు పలు విద్యా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, ప్రహరీ గోడలు, డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి ప్రాథమిక మౌలిక వసతులు అనేక చోట్ల తగిన స్థాయిలో లేవని తెలిపారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ



చేస్తున్నాయని ఆరోపించారు. ఫీజుల వివరాలను పారదర్శకంగా ప్రకటించకుండా ఇష్టానుసారంగా వసూళ్లు చేస్తున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కొన్ని పాఠశాలలు విద్యార్థులు తమ వద్ద నుంచే లేదా నిర్దిష్ట దుకాణాల నుంచే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ అక్రమ విక్రయాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, ప్రభుత్వ అనుమతులు లేకుండా లేదా విద్యాశాఖ నిబంధనలను పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి, వాటిపై సమగ్ర విచారణ జరిపి అవసరమైతే గుర్తింపును రద్దు చేయాలని డీఈవోను కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు మారం సందీప్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నాయకులు అజయ్, విఘ్నేష్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయిలో విద్యార్థుల ప్రదర్శన దక్కిన అవార్డులు ప్రసంగి ప్రత్యేకం విజయవంతమైన సమ్మర్ క్యాంపు

- స్టూడెంట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధతో తరగతులు
- రెగ్యులర్ క్లాసెస్ కూడా అందుబాటులో: డైరెక్టర్ శ్రీలత
- ప్రసంగి డ్యాన్స్ స్టూడియో ఫిట్‌నెస్ సెంటర్‌లో చక్కటి లెర్నింగ్







**జమ్మికుంట జూన్ 9 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్‌లో గల ప్రసంగి డ్యాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్‌లో సుమారు 40 రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. ఈ సమయంలో విద్యార్థులు చక్కగా డ్యాన్స్ లెర్నింగ్ పైన ఫుల్ ఫోకస్ చేశారు ముఖ్యంగా ఈ క్యాంప్ విద్యార్థుల కోసమే ప్రత్యేకంగా మాస్టర్లు చక్కటి ట్రైనింగ్ ఇచ్చారు విద్యార్థులు ప్రతీ ఒక్కరూ డ్యాన్స్‌లో రాణించేలా చక్కగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో వారికి చక్కటి ప్రవర్తన అలవడేలా పలు సలహాలు సూచనలు చేశారు ప్రత్యేకంగా సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులను పోటీలలో పాల్గొనేలా చేశారు. పోటీలలో పాల్గొన్న ఆయా విద్యార్థులు రాష్ట్రా స్థాయిలో అవార్డులు అందుకోవడం విశేషంసమ్మర్ క్యాంప్‌లో డ్యాన్స్‌లో 75 మంది విద్యార్థులు కరాటే క్లాసులకు 25 మంది విద్యార్థులు హాజరయ్యారు. కరాటేతో పాటు డ్యాన్స్ లెర్నింగ్ పైన స్టూడెంట్స్ ఫుల్ ఫోకస్ చేశారని డ్యాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ డైరెక్టర్ ఎన్.శ్రీలత పేర్కొన్నారు. వేసవి కాలంలో విద్యార్థులు అలా ఇంట్లోనే స్మార్ట్ ఫోన్‌కు అతుక్కుని పోయి, డిజిటల్ స్క్రీన్ టైం పెంచుకుని శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పడకుండాచక్కగా తమకు ఆసక్తి ఉన్న డ్యాన్స్‌పైన శ్రద్ధ పెట్టి డ్యాన్స్‌తో పాటు చక్కటి అలవాట్లు క్రమశిక్షణ పైన మాస్టర్ల ద్వారా పలు విషయాలు నేర్చుకున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వెల్లడించారు విద్యార్థులు సమ్మర్ క్యాంపులో డ్యాన్స్ నేర్చుకోవడమే కాకుండా ఆ డ్యాన్స్‌ను పోటీలలో ప్రదర్శించి అవార్డులు రాష్ట్రస్థాయిలో సాధించడం గొప్ప విషయమని పేరెంట్స్ తెలిపారు విద్యార్థుల నడత నడక సన్మార్గంలో ఉండేలా డ్యాన్స్ మాస్టర్ ప్రసంగి సూచనలు సలహాలు ఇస్తూ ముఖ్యంగా చిన్నారులకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పిస్తానని అమ్మాయిలను అనుకోని పరిస్థితులు ఏవి ఎదురైనా తట్టుకుని నిలబడగలిగే శక్తిమంతులుగా తీర్చిదిద్దేలా తన వంతుగా చక్కటి ట్రెయినింగ్ ఇచ్చారనిఓ పేరెంట్. చెప్పారువిద్యార్థులకు తాము ఏదైనా సాధించగలమైన నిండైన ఆత్మవిశ్వాసం ఉండాలని, అది తమకు నచ్చిన పని చేయడం ద్వారానే లభిస్తుందని పలువురు చెబుతున్నారు. ఈ క్రమంలోనే తమకు ఆసక్తి, అభిరుచి కలిగిన విషయాలను స్టూడెంట్స్ తల్లిదండ్రులు గుర్తించి వారిని ఆ దిశగా ప్రోత్సహించడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ఈ సందర్భంలోనే డ్యాన్స్ ద్వారా పిల్లలకు స్టేజీపైన తాము ప్రదర్శించడమే కాదు అవార్డులు కూడా సాధిస్తున్నామని కాన్ఫిడెన్స్ వచ్చినపుడు వారు ఆటోమేటిక్‌గా జీవితంలో చక్కటి అడుగులు ముందుకు వేయొచ్చని వివరిస్న్?న్నారుప్రసంగి స్టూడియోలో నిర్వహించిన సమ్మర్ క్యాంపునకు పిల్లలు ఎంతో హాయిగా ఆసక్తితో ఎప్పుడెప్పుడు స్టూడియోకు వెళ్లి చక్కగా డ్యాన్స్ కరాటే నేర్చుకుందామాఅనేట్టుగా వచ్చారని ప్రసంగి స్టూడియో నిర్వాహకులు తెలిపారు తాము స్టూడియోలో చక్కటి విషయాలు నేర్చుకున్నామని తమకు నచ్చిన ప్రదేశంగా ప్రసంగి డ్యాన్స్ స్టూడియో ఫిట్‌నెస్ సెంటర్ ఉంటుందని కొందరు విద్యార్థులు వెల్లడించారు ప్రసంగి డ్?న్స్ స్టూడియోలో సమ్మర్ క్యాంప్ ముగిసిందని రెగ్యులర్ క్లాసెస్ ఉంటాయని ఆసక్తి గల వారు సదరు స్టూడియోలో లేదా 9573551643,9573831643 నంబర్లలో సంప్రదించొచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు ఉన్నత విద్యావంతుడు అయిన ప్రసంగి సారథ్యంలో స్టూడియో మరింత ముందుకు సాగుతున్నదని, ప్రసంగి డ్యాన్స్ స్టూడియోలో జాయిన్ అయిన ప్రతీ ఒక్కరినీ డ్యాన్స్ మాస్టర్లు మానిటర్ చేస్తూటీమ్ పరంగానే కాక ఇండివిడ్యువల్‌గానూ ప్రతీ ఒక్కరూ ఎక్సెల్ అయ్యేలా శ్రద్ధ కనబరుస్తున్నారని స్టూడెంట్స్ పలువురు స్పష్టం చేశారు

# కార్మిక కాలనీల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కార్మిక సంఘం సిఐటియు.
- వర్షానికి విరిగిపడ్డ చెట్టు.. తృటిలో తప్పిన ప్రమాదం.
- ఇళ్లల్లోకి చేరిన డ్రైనేజీ నీరు.
- కార్మిక కుటుంబ సభ్యుల అవస్థలు.









**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి జూన్ 09 :**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక కాలనీల్లో కార్మిక కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా బస్తీబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా ఎనిమిదో కాలనీ,లక్ష్మీనగర్ పరిధిలోని టి టూ 1285, 1286 క్వార్టర్స్ మీద ఒక భారీ చెట్టు విరిగి రెండు క్వార్టర్లపై పడింది,1289 క్వార్టర్ పై చెట్టు విరిగి పడింది.ఈ ప్రమాదంలో క్వార్టర్లలోని కార్మిక కుటుంబాలకు తృటిలో ప్రాణాపాయం తప్పింది.ఇదే ప్రాంతంలో చాలా క్వార్టర్లలో డ్రైనేజీ నీరు ఇళ్ల లోపలికి వస్తుందని కార్మిక కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని,అదేవిధంగా ఎనిమిదవ కాలనీలోని 16వ డివిజన్ పరిధిలో ఉన్న 277 క్వార్టర్ నుండి 294 క్వార్టర్ వరకు డ్రైనేజీ నీరంతా కార్మికుల ఇళ్ల లోపలికి చేరింది.దీంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ కార్మిక కుటుంబాలు వెంటనే సిఐటియు యూనియన్ నాయకత్వాన్ని సంప్రదించగా, బాధిత కుటుంబాల పిలుపునకు వెంటనే స్పందించిన యూనియన్ నాయకులు బస్తీబాటలో భాగంగా ఆయా ప్రాంతాలను సందర్శించి,కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.గత రెండు, మూడు సంవత్సరాలుగా తాము ఇటువంటి తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నామని, యాజమాన్యం పట్టించుకోవడం లేదని సివిల్ డీజీఎంకి సమస్యల గురించి వినతిపత్రం ఇస్తే బాధ్యత రహితంగా సమాధానాలు చెప్తున్నారని కార్మిక కుటుంబాలు యూనియన్ నేతలకు వివరిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య తీవ్రతను గమనించిన సిఐటియు నాయకులు వెంటనే సింగరేణి సివిల్ డిజీఎంతో ఫోన్ ద్వారా మాట్లాడి,క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభం కావడానికి ముందే ఓసీలలో బొగ్గు ఉత్పత్తిపై అంతరాయం జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకునే యజమాన్యం, కార్మిక కుటుంబాల నివాస ప్రాంతాలలో ఇలాంటి దయనీయమైన పరిస్థితిల గురించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ..ఏళ్ల తరబడి కార్మికులు ఇలాంటి సమస్యలతో నరకం చూస్తుంటే యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. వర్షాల కాలం ప్రారంభమైనందున కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారం లేదా పది రోజుల్లోగా ఈ సమస్యలన్నింటినీ శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కుంట ప్రవీణ్ కుమార్, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి సోమారపు వెంకన్న,భూమయ్య, వినేష్, శివకుమార్,రాజేష్ వీరితో పాటు సిఐటియు బ్రాంచ్ నాయకత్వం, స్థానిక కార్మిక కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.

- ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు, పి ఓ డబ్ల్యు ( స్త్రీ విముక్తి), పి డి ఎస్ యు ( వి) తదితర ప్రజా సంఘాల డడిమాండ్




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎస్‌గ్రేసియా ప్రకటించాలని, డిమాండ్ చేస్తూ, ప్రైవేటు ఏజెన్సీ భద్రతా చర్యల లోపాన్ని ఖండిస్తూ ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పి ఓ డబ్లు (స్త్రీ విముక్తి), పిడిఎస్యు ( వి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రం పెద్దాపురం, గుర్రాల సెంటర్ లో మంగళవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పజెప్పడం వలన భద్రతా చర్యల లోపం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ నిర్వహించాలని, బాధ్యులపై హత్య నేరం, క్రిమినల్ కేసులను నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా ప్రమాదంలో మరణించిన మృతులకు ప్రజా సంఘాల తరఫున ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ ప్రమాదంపై ప్రభుత్వం బాధ్యత వహించాలని, గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రకటించినట్లుగా కోటి రూపాయలు నష్టపరిహారాన్ని తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, 25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలలో భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని, ప్రాణ నష్టాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు మడికి సత్యం, ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా నాయకులు రెడ్డి దుర్గాదేవి, చింతపల్లి రత్నం, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు ఎల్లే సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. బి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీ ఆర్ సి ఎస్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ.

# మెట్రో ఉదయం టీవీ 14వ వార్షికోత్సవం ఘనంగా

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కేక్ కట్





**రేగొండ మండల రిపోర్టర్ జూన్ 09( ప్రజావాణి):-** ప్రజా సమస్యలను నిర్భయంగా వెలికితీస్తూ 14 ఏళ్లుగా సేవలు అందిస్తున్న "మెట్రో ఉదయం టీవీ" వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది.

ఈ వేడుకలక హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఛానెల్ యాజమాన్యం, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మెట్రో ఉదయం టీవీ గ్రామస్థాయి సమస్యల నుంచి ప్రభుత్వ విధానాల వరకు ప్రతి అంశాన్ని ప్రజల ముందు ఉంచుతోందని కొనియాడారు. "నిజం నిర్భయంగా" అనే నినాదంతో ఛానెల్ కొనసాగాలని, ప్రజల గొంతుకగా ఇలాగే నిలబడాలని ఆకాంక్షించారు.2009 నుంచి ప్రారంభమైన ఈ ఛానెల్ రైతు, విద్యార్థి, ఉద్యోగ సమస్యలపై వందలాది కథనాలు ప్రసారం చేసి అధికారులను స్పందింపజేసింది. రేగొండ మండలంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు వేదికగా నిలిచింది.వార్షికోత్సవం సందర్భంగా ఛానెల్ సిబ్బంది, రిపోర్టర్లు, వీక్షకులకు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. రాబోయే రోజుల్లో మరింత బాధ్యతతో ప్రజా సమస్యలపై పోరాడుతామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్టెం కోటి, పి సి డబుల్ టీవీ రిపోర్టర్ రోంటాల శంకర్, వెలుగు పత్రిక రిపోర్టర్ బత్తుల ఆనంద్, మెట్రో ఉదయం టీవీ జిల్లా స్టాపర్ బండారి రాజు, శుభోదయం రిపోర్టర్ మంతెన సురేష్, తదితరులు పాల్గొన్నారుద

# ఈనెల 12న జమ్మికుంటకు హరీష్ రావు రాకబీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- బీఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడవెల్లి కొండాల్ రెడ్డి



**జమ్మికుంట జూన్ 9 (ప్రజావాణి)**ఈ నెల 12న జమ్మికుంటలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని బీఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడవెల్లి కొండాల్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ విస్తరణకు కీలకమని పేర్కొంటూప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి సభ్యత్వాల నమోదు చేపట్టాలని సూచించారు పార్టీ సిద్ధాంతాలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కొత్త సభ్యులను చేర్చుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాజీ మంత్రులు హరీష్ రావు, జీవన్ రెడ్డి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పార్టీ సీనియర్ నాయకులు రాకేష్, జీవీ రామకృష్ణారావు హాజరవుతారన్నారుఈ సమావేశంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు డాక్టర్ సంఘం ఐలయ్య నాయకులు పోరెడ్డి దయాకర్ రెడ్డి కందుగుల ఉపసర్పంచ్ మండ సతీష్ దాసరి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రిని సన్మానించిన భువనగిరి ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 09**టిజీఎస్పిడిసిఎల్ నూతన విద్యుత్ సదుపాయాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘన స్వాగతం పలికి సన్మానించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్ పీడీసీఎల్) , యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ని భువనగిరి శాసనసభ్యులు కుంభ మహేష్ కుమార్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావులు కలిసి ఘనంగా సన్మానించారు.

# భిన్నత్వంలో ఏకత్వము గా ఐక్యత చాటుకున్న నగరంపల్లి గ్రామ సంబరాలు.









**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ వజ్రపుమండలము నగరంపల్లి గ్రామోత్సవాలు తొమ్మిది రోజులు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా నిన్న రాత్రి అతి పెద్ద ప్రోగ్రామ్ను కండక్ట్ చేయడం జరిగింది ఈ ప్రోగ్రాం లో జబర్దస్త్ స్కిట్స్ కామెడీతో హైపర్ ఆది,శాంతి,దొరబాబు, రైసింగ్ రాజు,ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. అదే విధంగా ఢీ షో సోమేష్, తేజస్విని తమ డాన్సులతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం అంతా ఆర్డిఎక్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హార్డీఎక్స్ డాన్సర్స్ అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా కార్యక్రమాలకి తండోపతండాలుగా చుట్టుపక్కల నుంచి జనసంద్రం తో నగరంపల్లి గ్రామం నిండింది. అందర్నీ కంట్రోల్ చేస్తూ కమిటీలన్నీ కూడా ఒకే తాటిపై నిలిచి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నగరంపల్లి కమిటీలు అన్నీ కూడా యూనిటీతో నిలిచారు. కార్యక్రమంలో భాగశీగా గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు యువజన సంఘ సభ్యులు అందరూ కూడా ఆధ్యాంతం తిలకించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలానే ప్రజలందరూ కలిసి ఒకే తాటిపై నిలిచి నగరంపల్లి గ్రామ సంబరాలు లాగా జరపాలని చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామస్తులు అందరూ కూడా నగరంపల్లి కీర్తిని కొనియాడారు.

## హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ

● ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన గిరిజన ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించబడింది.




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జూన్ 09** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన గిరిజన ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి గిరిజన పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ , రాందాస్ నాయక్ , మాజీ మంత్రివర్యులు రవీంద్ర నాయక్ , మాజీ శాసన మండలి సభ్యులు రాముల నాయక్ , టిపిసిసి అధికార ప్రతినిధి వెంకన్న నాయక్ , రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (డీసీసీ అధ్యక్షులు), ట్రైకార్ (౧=×జూ=) చైర్మన్ బెల్లయ్య నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన గిరిజన నాయకులు హాజరయ్యారు.సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గిరిజనుల రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 50 రోజుల బస్సు యాత్ర నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.ఈ బస్సు యాత్ర ద్వారా గిరిజన రిజర్వేషన్ల ప్రాముఖ్యత, వాటి ద్వారా గిరిజన సమాజానికి కలిగిన ప్రయోజనాలు, కాంగ్రెస్ పార్టీ గిరిజన సంక్షేమానికి చేసిన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ బస్సు యాత్ర కొనసాగుతుందని, యాత్ర ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.గిరిజన హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ల అమలు మరియు సంక్షేమ కార్యక్రమాల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు

## ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే ఉలిక్కిపడాల్సిన అవసరం లేదు:

● మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 09** పెద్దపల్లి: ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే ఉలిక్కిపడాల్సిన అవసరం లేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత టి. హరీష్ రావు పెద్దపల్లి పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నించగా, స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.ఆచరణలో అమలు కాని అనేక హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ఎన్నికల హామీలను విస్మరిస్తోందని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం జరుగుతోందని, రూ.80,500 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని అనేక జిల్లాలకు సాగునీరు అందడంతో పంట దిగుబడులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. 2014-15లో 68.17 లక్షల టన్నులుగా ఉన్న ధాన్యం ఉత్పత్తి, 2023-24 నాటికి సుమారు 260 లక్షల టన్నులకు పెరిగిందని వివరించారు. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయని, సోలార్ పంపుసెట్ల పేరుతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రీపెయిడ్ మీటర్ల అంశాన్ని ముందుకు తెస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సోలార్ పంపుసెట్లు అంటూ రైతులను గందరగోళానికి గురి చేస్తోందని అన్నారు.ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.2,500, కళ్యాణ లక్ష్మి కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, ఆసరా పెన్షన్‌ను రూ.4,000కు పెంపు, రైతు బీమా, రైతు భరోసా వంటి పథకాల హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటి అమలుపై స్పష్టత ఇవ్వకుండా తప్పించుకుంటోందని ఆరోపించారు. 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు వెయ్యి రోజులకు చేరువవుతున్నప్పటికీ అమలు దిశగా చర్యలు కనిపించడం లేదని విమర్శించారు.గత ఐదున్నర నెలలుగా రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో మరణించిన రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందడం లేదని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నిస్తే ఇందిరమ్మ బీమా పథకం గురించి చెప్పడం విచిత్రమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో పెద్దపల్లి నియోజకవర్గంలో అధిక తూకం లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిగాయా అని ప్రశ్నించారు. మిల్లర్లు ట్రక్ షీట్లు మార్చి రైతులకు అన్యాయం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పకుండా తొందరపాటు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు.హరీష్ రావు ఇరిగేషన్, వైద్యారోగ్య, ఆర్థిక శాఖల మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాంటి నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం తగదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, గర్రెపల్లి పీఏసీఎస్ చైర్మన్ సందీప్ రావు, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పీటీసీ వంగాల తిరుపతిరెడ్డి, ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ సుజాత రవీందర్, నాయకులు మార్కు లక్ష్మణ్, సలేంద్ర రాములు, ముత్యాల రాజయ్య, తీగల సదయ్య, కొయ్యడ సతీష్ గౌడ్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి, కార్తీక్, ఖదీర్ ఖాన్, కొండల్ రాజా, దేవానంద్ శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్, అల్లం సదయ్య, శ్రీనివాస్ రెడ్డి, ముఖీమ్, వహీద్, బాలసాని నరేష్, అజార్, ఆదిల్, అతిక్, శ్రావణ్, రాజేష్, జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సుగాలిమిట్ట ఘాట్ ప్రమాదంలో సేవాభావం తండ్రి-కొడుకులను సత్కరించిన సీఐ సుబ్బరాయుడు




**మన ప్రజావాణి పుంగనూరు, జూన్ 9** అన్నమయ్య జిల్లా పుంగనూరు మండలం సుగాలిమిట్ట ఘాట్ వద్ద ఇటీవల జరిగిన లారీ ప్రమాద సమయంలో సేవా దృక్పథంతో స్పందించి ట్రాఫిక్ పునరుద్ధరణకు సహకరించిన తండ్రి-కొడుకులను పుంగనూరు సీఐ సుబ్బరాయుడు ఘనంగా సత్కరించారు.ఈ నెల 6వ తేదీ రాత్రి రెండు లారీలు ఢీకొనడంతో వాటి ఇంజిన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో బోడేవారిపల్లి గ్రామానికి చెందిన కె. భూపతి, ఆయన కుమారుడు మోహిత్ కుమార్ వెంటనే స్పందించి హిటాచీ యంత్రాన్ని సంఘటనా స్థలానికి తరలించారు. ప్రమాదానికి గురైన లారీలను రహదారి పక్కకు తొలగించి, ట్రాఫిక్‌ను సజావుగా పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించారు.వారి సేవలను గుర్తించిన పుంగనూరు సీఐ సుబ్బరాయుడు పోలీసు సిబ్బందితో కలిసి భూపతి, మోహిత్ కుమార్‌లను శాలువాలతో సత్కరించి అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం సమాజానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.స్థానిక ప్రజలు సైతం తండ్రి-కొడుకుల సేవా స్ఫూర్తిని కొనియాడుతూ అభినందనలు తెలిపారు. వారి సమయస్ఫూర్తి, సేవాభావం వల్ల ట్రాఫిక్ సమస్య త్వరగా పరిష్కారమైందని పేర్కొన్నారు.

## కెక్కెర్ల రాజయ్య నేత్రదానం....ఇద్దరి జీవితాల్లో వెలుగు





**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి జూన్ 09 :** రామగిరి మండలానికి బేగంపేట చెందిన కెక్కెర్ల రాజయ్య మరణానంతరం వారి కుటుంబ సభ్యులు గొప్ప మానవతా నిర్ణయం తీసుకొని నేత్రదానానికి అంగీకరించారు.ఈ సందర్భంగా రాజయ్య రెండు కార్నియాలను సేకరించి అవసరమైన వారికి అందించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ..... మరణానంతరం కూడా మరొకరికి చూపునిచ్చే నేత్రదానం అత్యున్నత దానమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంపొందించుకొని ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.రాజయ్య కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. మృతుని కుటుంబసభ్యులు కుమారుడు రాజ్ కుమార్, కోడలు రమాదేవి,కుమార్తెలు బొల్లెపల్లి పద్మ,వేముల విజయ,మోతుకూరి స్వర్ణలత,వడ్లకొండ సునీతలు నేత్రదానానికి సహకరించినందుకు పలువురు అభినందించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ... కుటుంబ పెద్దను కోల్పోయిన తీవ్ర విషాద సమయంలోనూ నేత్రదానానికి అంగీకరించి ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన రాజయ్య కుటుంబ సభ్యుల సేవాభావాన్ని అభినందించారు.వారి ఈ మానవతా నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, మరెందరో నేత్రదానానికి ముందుకు రావడానికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి,తోట చంద్రయ్య, తులసి రామ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతుకూరి అవినాష్ గౌడ్,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి,సభ్యులు సమ్మయ్య తదితరులు పాల్గొని రాజయ్య కుటుంబ సభ్యులను అభినందించారు.రాజయ్య కుటుంబం చూపిన ఈ మానవతా స్ఫూర్తి సమాజానికి స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఆగమ పాఠశాల ప్రవేశ పరీక్ష




**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 9 (ప్రజావాణి)** దేవస్థానం నిర్వహిస్తున్న వీరశైవ ఆగమపాఠశాల ప్రవేశ పరీక్ష ఈ రోజు (09.06.2026) నిర్వహించబడింది. చంద్రవతి కల్యాణమండపములో ఈ పరీక్షను నిర్వహించడం జరిగింది.వీరశైవ ఆగమ కోర్సులో ప్రవేశానికై ఈ పరీక్షను నిర్వహించబడింది. ఈ రోజు జరిగిన ప్రవేశ పరీక్షకు మొత్తం 25 మంది అభ్యర్థుల దరఖాస్తు చేసుకోగా 22 మంది పరీక్షకు హాజరయ్యారు. ముగ్గురు గైరు హాజరు అయ్యారు. హాజరైన వారందరూ ప్రవేశ అర్హతను పొందారు. కోర్సులో ప్రవేశ అర్హతను పొందిన వారి ధృవీకరణ పత్రాలు పరిశీలించబడ్డాయి.కాగా ఈ ఆగమ కోర్సు కాలపరిమితి 6 సంవత్సరాలు. విద్యాభ్యాస సమయంలో విద్యార్థులందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించబడుతుంది.కాగా ఈ పరీక్ష నిర్వహణలో స్వామివారి ఆలయ ఉప ప్రధానార్చకులు మరియు ఆగమ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శివశంకరయ్య స్వామి, సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములు, పాఠశాల పర్యవేక్షకులు డి.రంగన్న, సంబంధిత గుమాస్తా మరియు పాఠశాల వార్డన్ జి.శ్రీనివాసులు, ఆగమ పండితులు ఎం.శివయ్య, ఆంగ్ల ఉపాధ్యాయులు డి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరల పెంపు పై నిరసన తెలియజేస్తూ ధర్నా చేసిన ప్రగతిశీల కార్మిక సమాఖ్య






**పలాస ప్రజావాణి ప్రతినిధి** కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపి,ప్రజల్లో కొనుగోలు శక్తిని క్షీణింపజేస్తుంది. 2014 లో తొలిసారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ పై ఇస్తున్న సబ్సిడీని క్రమేపీ తగ్గిస్తూ,మరో వైపు వాటి ధరలను అదును చూసి ప్రతీ ఏడాదీ పెంచుకుంటూ పోతుంది. 5 రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే 4 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన మోదీ ప్రభుత్వం తాజాగా మరోసారి వంట గ్యాస్ భారాన్ని సామాన్య ప్రజలపై మోపుతుంది.ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు మార్చి 7న వంటగ్యాస్ సిలిండర్ పై అరవై రూపాయలు పెంచగా ఎన్నికల తర్వాత ఇప్పుడు సిలిండర్ పై ఇరవై తొమ్మిది రూపాయలను పెంచింది ,దీంతో వంట గ్యాస్ సిలిండర్ ధర తొమ్మిది వందల అరవై ఎనిమిది రూపాయల యాభై పైసలు (? 968.50 )ధర పెరిగింది. ఒక ప్రక్క సంపన్నులకు విమాన ఇంధన ధరలు తగ్గించి సామాన్యులపై మోయలేని భారాన్ని మోపుతోంది , పెంచిన ఇంధన ధరల ఫలితంగా రవాణా రంగం పై ప్రభావం చూపి నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయి. ఓ పక్క కార్పొరేట్ రంగాన్ని పెంచి పోషిస్తూ సామాన్యుల పై మోయలేని భారాన్ని వేస్తుంది. పెంచిన డీజిల్, పెట్రోల్,గ్యాస్,నిత్యావసర వస్తువులు ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రగతి శీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో పలాసఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ప్రగతి శీల కార్మిక సమాఖ్య (శ్రీకాకుళం జిల్లా కమిటీ) పుచ్చ దుర్యోధన (కార్యదర్శి), మద్దీల ధర్మారావు(అధ్యక్షులు),దాసరి శ్రీరాములు (రైతాంగ కమిటీ నాయకులు),కారి పురుషోత్తం ,మురిపింటి గంగయ్య,గర్తం కుర్మరావు,మామిడి గణపతి,సాలిన వీరాస్వామి,బి లక్ష్మణరావు ,బొడ్డు పాపారావు,పి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సీపీఐ, ఏఐటీయూసీ నిరసన



**మన ప్రజావాణి పుంగనూరు, జూన్ 9** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పుంగనూరు పట్టణంలోని ముడెప్ప క్రాస్ వద్ద సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఆటో కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ టౌన్ కార్యదర్శి రామమూర్తి, ఏఐటీయూసీ నాయకుడు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతవరకు అమలు చేస్తున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి సామాన్య ప్రజలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే కార్మికుల పరిస్థితిని ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకుని ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వాసు, సలీం, అలీ, సురేష్, సుబ్రహ్మణ్యం, నరేష్, ఈశ్వర్, బాబాజాన్, జాఫర్, హుస్సేన్, మౌలతో పాటు పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## పమ్మి రైతు వేదికలో ఏఈఓ లిఖితకు ఘన వీడ్కోలు సత్కారం



**ముదిగొండ జూన్ 9 ప్రజావాణి ప్రతినిధి:** ఇటీవల బదిలీ అయిన అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఏఈఓ) లిఖిత బదిలీ వీడ్కోలు సమావేశం పమ్మి రైతు వేదికలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రైతులు మాట్లాడుతూ.. పమ్మి మరియు న్యూ లక్ష్మీపురం క్లస్టర్ రైతులకు ఏఈఓ లిఖిత అందించిన విలువైన సేవలు, వ్యవసాయ మార్గదర్శకత్వం ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. క్లిష్ట సమయాల్లో సైతం రైతులకు అండగా ఉంటూ, వారి సంక్షేమం కోసం ఆమె పడిన తపన తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.అనంతరం గ్రామంలో ఆమె అందించిన ఉత్తమ సేవలను అభినందిస్తూ.. న్యూ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య మరియు ఇతర ప్రముఖులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక కానుకను అందజేశారు. కొత్త ప్రాంతంలో కూడా ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాకదాని చెన్నయ్య, మోరం రాము, బత్తుల నరేష్, కొట్టే శ్రీను, గుండెల మనోజ్, మాజీ వార్డు మెంబర్ మార్తి వీరయ్య, పమ్మి మరియు న్యూ లక్ష్మీపురం క్లస్టర్ పరిధిలోని రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరేలా చూడాలి...

- సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి కట్టుగా కృషి చేయాలి.
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 09** సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరేలా జిల్లా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు , ప్రజా ప్రతి నిధులు కలిసికట్టుగా కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి అన్నారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ , పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పలువురు ప్రజా ప్రతినిధులు , అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీ చామల కిరణ్ రెడ్డికి వివిధ శాఖల అధికారులు నివేదికలు వారి పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడు తున్న అభివృద్ధి కార్య క్రమాలను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నం దున సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలని , అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు పెద్ద ఎత్తున ప్రచారం చేసి అవగాహన కల్పించి ప్రజలు సద్విని యోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆయా శాఖల్లో అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సద్విని యోగం అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ , మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ ఆధ్వర్యంలో భారీగా తనిఖీలు

- గంజాయి పట్టుకున్న జెస్సి..?





**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 9.**కమాన్ పూర్ మండలంలో పలు కేంద్రాల్లో నార్కోటిక్ బృందం ఆధ్వర్యంలో భారీగా తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా కమాన్ పూర్ ఒక హోటల్ వద్ద జెస్సి అనే శునకం గంజాయిని పట్టుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల,గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్ పూర్ క్రాస్ రోడ్డు, పెద్దపల్లి మంథని ప్రధాన దారి హోటల్ వద్ద జెస్సి శునకంతో భారీ ఎత్తున తనిఖీలను నిర్వహించారు.నియంత్రణ, ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా కమిషనరేట్ పరిధిలోని నార్కోటిక్ డాగ్ స్క్వాడ్,యాంటీ నార్కోటిక్స్ వింగ్,కమాన్ పూర్ సమన్వయంతో ఎస్సై కొట్టే ప్రసాద్ ఆదేశాల మేరకు కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అనుమానిత వ్యక్తులు,ప్రయాణికుల సామాన్లు,హోటళ్ల పరిసరాలు,పాన్ షాపులు, అనుమానాస్పద ప్రదేశా లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ లు రహీం,ఖలీల్ ఖాన్ లు మాట్లాడుతూ... ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో , మధునయ్య,దాసి సతీష్, జంగిలి రమేష్,నార్కోటిక్ మట్ట రమేష్,హజ్రత్ , తిరుపతి ఉన్నారు.

# పెంచిన పెట్రోల్ గ్యాస్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

- వామపక్ష విప్లవ పార్టీ నాయకులు డిమాండ్...











**పలాస ప్రజావాణి ప్రతినిధి** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేకపోతే దశల వారి ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మోహనరావు,సిపిఎం స్థానిక నాయకులు యన్ గణపతి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లండ వెంకటరమణ మండల నాయకులు సిపిఐ యం యల్ లిబరేషన్ నాయకులు టి సన్యాసి రావు, మద్దిలి రామారావు, న్యూ డెమోక్రసీ నాయకులు జుత్తు వీరాస్వామి,మద్దిలి వినోద్ కుమార్ , సిపిఐ యంయల్ జనశక్తి నాయకులు కోనేరు రమేష్ లు హెచ్చరించారు. పెట్రోల్ డీజిల్ ధర తగ్గించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో కాశీబుగ్గ రామాలయం వద్ద నుండి రాస్తారోకో కోసం ర్యాలీగా వెళ్తున్న సందర్భంగా పాత బస్టాండ్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో ఉద్యమకారులకి పోలీసులకు మధ్య తోపులాట వాగ్వాధం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి టిడిపి కూటమి ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గిస్తామని నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని వాగ్దానం చేసి అధికారంలో వచ్చిన వెంటనే ధరలు పెంచి ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. పది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు, రెండుసార్లు వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజల పైన తీవ్రమైన భారాలు మోపిందని దీని వలన ప్రజలు బ్రతుకులు దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ సర్కార్ ట్రంప్ ఆంక్షలు తలొగ్గి ఇరాన్ రష్యా నుండి చౌకగా వచ్చే ఆయిల్ గ్యాస్ దిగుమతిని నిలుపుదల చేయడం వలన మనకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని విమర్శించారు. పచ్చి మాసియా యుద్ధాన్ని బూసిగా చూపి ప్రజలపై భారాలు వేయడం ఎంతవరకు సమంజసమని విమర్శించారు.ఒకవైపున సంపన్నుల కు సబ్సిడీలు ఇస్తూ మరొకవైపున పెట్రోల్ డీజిల్,వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం వల్ల అన్ని నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని మరొకవైపున ప్రజల ఆదాయాలు పెరగకపోవడంతో పేద మధ్యతరగతి బ్రతుకులు దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయిన కేజీ బేసిన్ సహజవాయువుల్ని మన రాష్ట్రానికి ఇవ్వకుండా అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ పై ఉన్న కేంద్ర రాష్ట్ర పన్ను తగ్గించాలని కేజీ బేసిన్ లో ఉత్పత్తి అయిన సహజవాయువుల్లో 50% రాష్ట్రాన్ని కేటాయించాలని నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పాత బస్టాండ్ వద్ద రాస్తారోఖో చేసేందుకు ఉద్యమ కారులు ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పెద్ద ఎత్తున తోపులాట జరిగింది.అనంతరం బస్టాండ్ లో జరిగిన సమావేశం లో వామపక్ష నాయకులు మాట్లాడుతూ నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరని ఉద్యమకారులు అన్నారు.ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు టి అజయ్ కుమార్, టి రాజు బి ప్రసాద్, వి కృష్ణారావు, యన్ ఢిల్లేశ్వరి జె భాగ్యలక్ష్మి వి ముకుందరావు,కె దుష్యంత్, జి జగదీశ్వరరావు, పి నాగేశ్వరరావు, వి పాపయ్య జి బాలకృష్ణ వివిధ ప్రజా సంఘాల నాయకులు యం నిర్మల, కె సుహాసిని, పి భూదేవి, బి శశిరేఖ, జ్యోతి, రేవతి, పుష్ప సుందరి,తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 9 (ప్రజావాణి)**లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (09.06.2026) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవ గా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయం సంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని,జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులం దరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు.అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వర స్వామికి సమర్పించడం జరుగుతుంది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# బోడుప్పల్ సర్కిల్ అభివృద్ధే లక్ష్యం -- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

- రూ.80 లక్షలతో బీపీఆర్ కాలనీ--ఆర్ఎన్ఎస్ కాలనీ ప్రధాన మార్గం డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**మేడిపల్లి జూన్ 09( మన ప్రజావాణి)**బోడుప్పల్ సర్కిల్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా పాలన ప్రభుత్వం నిరంతరం నిధులు మంజూరు చేస్తోందని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు.మంగళవారం బోడుప్పల్ సర్కిల్‌లోని బీపీఆర్ కాలనీ నుంచి ఆర్ఎన్ఎస్ కాలనీ ప్రధాన మార్గం వరకు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి బోడుప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,సీనియర్ నాయకులు బొమ్మకు రమేష్,మాజీ కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ,బొమ్మక్ కళ్యాణ్ కుమార్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు బొమ్మక్ రమేష్,బొమ్మక్ విశ్వనాథ్, పడతాం లోకేష్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జి సమతా యాదవ్,యువజన కాంగ్రెస్ నాయకుడు అసర్ల బీరప్ప,ఉరటి మహేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పెవరిది... రెవెన్యూదేనా? సరిచేయాల్సిన బాధ్యత లేదా?

- ఆన్‌లైన్‌లో గ్రామకంఠం.. ఎస్ఎల్ఆర్‌లో కుంటగా నమోదు
- ముప్పై ఏళ్ల క్రితమే ఇంటి పట్టాలు మంజూరు






**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 9** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం-2005ను అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ పేర్కొన్నారు.చౌడేపల్లి పట్టణంలోని విడోస్ కాలనీ (బీసీ కాలనీ) సర్వే నంబర్ 54/3లో సుమారు 30 సంవత్సరాల క్రితమే ప్రభుత్వం ఇంటి స్థల పట్టాలు మంజూరు చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం గ్రామకంఠ భూముల రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించడంతో స్థానికులు తమ స్థలాలను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు రెవెన్యూ శాఖను ఆశ్రయిస్తున్నారు. దీనికోసం సర్వేయర్ నిర్వహించిన సర్వే స్కెచ్, అడంగల్, 1-బి వంటి రికార్డులు సమర్పించి గ్రామ రెవెన్యూ అధికారి, తహసీల్దార్ ధ్రువీకరణ పొందాల్సి ఉంటుంది. అయితే సంబంధిత భూములు ఆన్‌లైన్ రికార్డుల్లో గ్రామకంఠంగా నమోదై ఉండగా, ఎస్ఎల్ఆర్ రికార్డుల్లో మాత్రం కుంటగా నమోదై ఉండటం ప్రజలను అయోమయానికి గురిచేస్తోంది.అదేవిధంగా, తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005కు సంబంధించిన బోర్డుల్లో ప్రస్తుతం విధుల్లో లేని అధికారుల పేర్లే ఉండటంతో ప్రజలు ఎవరికి దరఖాస్తు చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గ్రామకంఠాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిన నేపథ్యంలో, గ్రామకంఠ భూములకు సంబంధించిన రికార్డులు గ్రామ రెవెన్యూ అధికారుల వద్ద అందుబాటులో ఉంచాలని, ఆన్‌లైన్ రికార్డుల్లో లోపాలు ఉంటే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సరిచేయాలని హరిప్రసాద్ కోరారు.ప్రజా సమస్యలను స్వచ్ఛందంగా గుర్తించి పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తొలకరి వర్షాలతో ... పల్లెల్లో వ్యవసాయ సందడి







**షాబాద్//, జూన్ 09 ( ప్రజావాణి )**తొలకరి వర్షాలు కురవడంతో షాబాద్ మండలంలో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. వర్షాల రాకతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ పొలాల్లోకి దిగి సాగు పనులను ప్రారంభించారు. ట్రాక్టర్లతో దుక్కి దున్నడం, విత్తనాల సిద్ధం, ఎరువుల కొనుగోలు వంటి పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్ తదితర పంటల సాగుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత కొంతకాలంగా వర్షాల కోసం ఎదురుచూసిన రైతులకు తాజా వర్షాలు ఊరటనిచ్చాయి. నేలలో తేమ పెరగడంతో విత్తనాలు వేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు తెలిపారు.వ్యవసాయ అధికారుల సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. తొలకరి వర్షాలతో ప్రారంభమైన ఈ వ్యవసాయ సీజన్ మంచి దిగుబడులు అందించాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మొత్తంగా తొలకరి వర్షాలు షాబాద్ మండల రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపి, వ్యవసాయ పండగకు నాంది పలికాయి.

# డిజిఎం కంభం వెంకట రమణారెడ్డికి ఘనంగా వీడ్కోలు



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 09 :**రామగుండం సింగరేణి ఆర్జీ త్రీ ఓసీపి వన్ గనిలో గత 19 సంవత్సరాలుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ఎంఎంసిగా విధులు నిర్వహించిన కంభం వెంకట రమణారెడ్డి బదిలీపై ఆర్జీ వన్ ఏరియా,జీడీకే కోల్ మైన్ ఓసీకి వెళు న్నారు.ఈ సందర్భంగా గని సిబ్బంది, సహోద్యోగులు ఆయనకు ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు.శాలువా,కండువాతో సత్కరించి స్వీట్ తినిపించారు.19 ఏళ్ల సుదీర్ఘ సేవలో ఐదు సంవత్సరాల పాటు షిఫ్ట్ ఇంచార్జి,పది సంవత్సరాలు డ్రిల్లింగ్ ఇంచార్జిగా,నాలుగు సంవత్సరాలు హాల్ రోడ్ ఇన్చార్జిగా పనిచేస్తూ రమణారెడ్డి చూపిన మంచితనం,సహాయ గుణం, సమస్యలను చాకచక్యంగా పరిష్కరించే చురుకైన ఆలోచనా విధానాన్ని అందరూ గుర్తు చేసుకున్నారు.ఎవరితోనైనా కలిసిమెలిసి,సులభంగా పనిచేయించుకునే ఆయన మానవత్వాన్ని అభినందించారు.బదిలీ అయిన గనిలోనూ మరింత మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు,కృతజ్ఞతలు తెలిపారు.గని మేనేజర్ రావుల పాపయ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్లాస్టింగ్ ఇన్‌ఛార్జ్ జనార్ధన్, డిజిఎం అమియా కుమార్ కుందు,హెడ్ ఓవర్‌మెన్లు డి. తిరుపతిరావు,భీమాని సంపత్,మోత్కూరి సాంబయ్య,రామకృష్ణ,డి. ప్రవీణ్,సర్వే ఛైన్మెన్ కొలిపాక సారయ్య,నామని మార్కండేయ,పాతకాల రాజారాం,తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంతో మోడల్ స్కూల్‌లో ప్రవేశాలపై అవగాహన



నంగునూరు, జూన్ 9 (ప్రజావాణి): విద్యార్థులకు హైస్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని అక్కెనపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జానయ్య తెలిపారు. నంగునూరు మండలంలోని పాలమాకుల, రాంపూర్, ఖానాపూర్, గట్లమల్యాల గ్రామాల్లో మంగళవారం మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులు, విద్యార్థులకు మోడల్ స్కూల్‌లో లభించే విద్యా సౌకర్యాల గురించి వివరించారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు డిజిటల్ తరగతుల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి యోగా, క్రీడలు, కంప్యూటర్ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. బాలికల కోసం వసతి సదుపాయాలతో కూడిన హాస్టల్, అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, కంప్యూటర్ ల్యాబ్, ఆధునిక విద్యా వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తిగా ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను పొందే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్ స్కూల్‌లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ సిబ్బంది గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# యాదగిరిగుట్ట క్షేత్రపాలకుడికి ప్రత్యేక పూజలు...





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 09తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో ప్రత్యేక అభిషేకాలను శోభాయ మానంగా నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని దివ్యాను భూతిని పొందారు.

# కోదాడలో స్వర్ణభారతి చలివేంద్రం సేవలు అభినందనీయం..



కోదాడ, జూన్ 9/ ప్రజావాణి :వేసవి తాపం నుంచి బాటసారులను, ప్రజలను కాపాడటానికి స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన చలివేంద్రం సేవలు అభినందనీయమని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ పేర్కొన్నారు. సుమారు 150 గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం కోదాడ వస్తుంటారు. ఈ క్రమంలో ప్రజలు డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేందుకు, ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల వ్యయంతో అధునాతనమైన హైటెక్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత మూడు నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ కేంద్రం ద్వారా ప్రతిరోజూ సుమారు 5 వేల మందికి పైగా చల్లని మినరల్ వాటర్‌ను అందిస్తున్నారు. ఈ చలివేంద్రంలో గత మూడు నెలలుగా తన సేవలను స్వచ్ఛందంగా అందిస్తున్న మీరాభిని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# అభివృద్ధి, అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం..

- మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు అవాస్తవం..
- ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయ సన్యాసం చేస్తాం..
- మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..
- పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి..
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు..



కోదాడ, జూన్ 9/ ప్రజావాణి కోదాడ నియోజకవర్గంలో అవినీతి జరుగుతుందంటూ మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,మాజీ సర్పంచ్ పారా సీతయ్యలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం పరిపాలనలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నియోజకవర్గ ప్రజలు అందరికీ తెలుసునన్నారు. గంజాయి,ఇసుక,మట్టికి గుడిబండ షాడో ఎమ్మెల్యే తో టోకెన్లు పెట్టించి మరి ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేసిన సంగతి నిజం కాద అని ప్రశ్నించారు. ఆఖరికి దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసిన నువ్వు నీతులు మాట్లాడడం సరికాదన్నారు. వేల కోట్ల నిధులు తీసుకువస్తూ ఎక్కడ కూడా అవినీతికి ఆస్కారం లేకుండా రెండు నియోజకవర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తమ నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై మరొకసారి నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్,ఎడవల్లి బాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, తూనం కృష్ణ, ఎలమందల నరసయ్య, పాశం శ్రీను, సైది బాబు, పిల్లుట్ల శ్రీను, బాగ్దాద్, పిడతల శ్రీను,గంధం యాదగిరి, చింతా బాబు, పాలూరి సత్యనారాయణ, ఉప్ప గండ్ల శ్రీను,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం వస్తే సమాజాన్ని అణిచివేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్...

- పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నారు.
- మంథనిలో దుద్దిళ్ల రాజ్యాంగం.. పోలీసుల రాజ్యం నడుస్తుంది.
- మా వర్గాలకు తగువులాట పెట్టి హైదరాబాద్‌లో మంట కాగుతున్న దుద్దిళ్ల.
- దుద్దిళ్ల అడుగులకు మడుగుల ఒత్తే పోలీసులను వదిలిపెట్టం.
- జైల్ భరోకు పిలుపునిస్తే మీ జైల్లు కూడా సరిపోవని గమనించాలి.
- కాంగ్రెస్ నాయకుడిని కాపాడేందుకే పూదరి సత్యంను అరెస్ట్ చేశారు.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.





గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి జూన్ 09మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు ఈ సమాజాన్ని అణిచివేస్తూ తొక్కిపెడుతూ ఎవరు మాట్లాడితే వాళ్లను జైలుపాలు చేస్తూ రాజ్యమేలుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, కమాన్‌పూర్ మార్కెట్ కమటి మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్‌ను మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్ట్ చేయడంతో రామగుండం సీపీ కార్యాలయం చేరుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నారని, ప్రతి రోజు ఏదో ఒక విధ్వంసంతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో బండి రాజు అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో అక్రమంగా పూదరి సత్యనారాయణగౌడ్‌ను అరెస్ట్ చేశారని,పూదరి అరెస్ట్ చెల్లదని ఇప్పటికే ఒకసారి జడ్జి చెప్పారని,ప్రస్తుతం కూడా జడ్జి పూదరి అరెస్ట్ చెల్లదని వెనక్కి పంపించారని,రామగుండం పోలీసులకు ఖాకీ దుస్తులు వేసుకునే నైతిక హక్కు లేదని, ఇప్పుడు పోలీసులు తలలు ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఈనాడు మంథనిలో దుద్దిళ్ల శ్రీధర్ రాజ్యంగం,పోలీసుల రాజ్యం నడుస్తుందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడుస్తలేదన్నారు. రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనికి వచ్చి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్టుకునే కర్ణాటక ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిందని, మంథనిలో రాజ్యాంగాన్ని వంచించి అవమానపర్చి చేతులో పట్టుకున్నందుకు సిగ్గు పడాలన్నారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్,ఆయన తమ్ముడు కలిసి తనపై రౌడీషీట్ పెట్టించాడని,అయినా తాము వాళ్లను,వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన పోలీసులను వదిలిపెట్టామని అన్నారు. కానీ పూదరి సత్యనారాయణను రాత్రి రెండు గంటలకు పట్టుకు వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్,ఆయన తమ్ముడు హైదరాబాద్‌లో ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని,వాళ్లకు వత్తాసు పలుకుతున్న పోలీసులను వదిలిపెట్టమని హెచ్చరించారు. దుద్దిళ్ల రాజ్యాంగం ఎక్కువ రోజులు నడువదని,ఇంకా రెండున్నర ఏండ్లు మాత్రమేనని ఆ తర్వాత ఇదే రోడ్డు మీద మీ బార్య తల్లి కూడా ఇక్కడ ఏడ్చే రోజులను తీసుకువస్తామని హెచ్చరించారు. గౌడ,కాపు వర్గాల్లో మా వాళ్లలో మా వాళ్లకే తగువులాటలు పెట్టించి హైదరాబాద్‌లో దుద్దిళ్ల శ్రీధర్ మంట కాగుతున్నాడని, రామగుండం పోలీసులను ఇప్పటికే హెచ్చరించినా మార్పు రావడం లేదన్నారు. ఇప్పటికే జైలుభరో కార్యక్రమం పెడుతామని చెప్పామని,జైలుభరో పెడితే మమ్మల్ని జైల్లో పెట్టడానికి మీ జైల్లు సరిపోవని ఆయన అన్నారు. ఐపీఎస్ అధికారి అంటే రాజ్యాంగాన్ని రక్షించే విధంగా పని చేయాలని,కానీ ఇక్కడ ఐపీఎస్ అధికారి ఉన్నా రాజ్యాంగం అవమానపడుతుందంటే మీ యూనీఫాంకే అవమానం అని గమనించాలని,పూదరి సత్యనారాయణ అరెస్ట్ చెల్లదరి రెండోసారి కోర్టు జడ్జి వెనక్కి పంపించారని ఆయన గుర్తు చేశారు. ఆత్మహత్య చేసుకున్న బండి రాజు తమ్ముడు ఇచ్చిన స్టేట్ మెంట్,బాధిత కుటుంబానికి రూ.25లక్షలు ఇస్తమని రాజు మృతికి కారకుడైన వ్యక్తి బాండ్ పేపర్ రాసి ఇచ్చారని ఆయన వివరించారు. అయితే రాజు ఆత్మహత్యకు కారకుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడంతో బాధిత కుటుంబానికి ఇచ్చే రూ.25లక్షలు ఇవ్వకుండా మోసం చేయడానికి,సదరు వ్యక్తిని కాపాడటానికి,దుద్దిళ్ల శ్రీధర్ కు వత్తాసు పలుకడానికి రాత్రికి రాత్రే పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేశారని,ఏ వన్‌ను వదిలిపెట్టి పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఇంత దౌర్భాగ్యమా అని ప్రశ్నించారు. ఆనాడు ఇక్కడ పని చేసిన ఎస్ఐలు సీఐలను జైలుకు పంపడానికి దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తే తాను కాపాడినా వాళ్లకు ఆ విశ్వాసం కూడా లేకుండా పోయిందని వాపోయారు. ఈ విషయంలో మంథని సీఐ రాజు,ఏసీపీ రమేష్‌లను మిమ్మల్ని వదిలిపెట్టమన్నారు. మరో రెండున్నర ఏండ్లలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, పదేండ్లు తాము అధికారంలో ఉన్నప్పుడు పోలీసులతో కలిసి గొప్పగా సేవలు అందించామని ఓపిక పడుతుంటే అరాచకాలు చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆనాడు ఇక్కడ పని చేసిన పోలీసులు నిష్పక్షపాతంగా పని చేశారని,గంజాయి కుట్రకు ఇక్కడ సీపీగా ఉన్న దుగ్గల్ సహకరించడని దుద్దిళ్ల శ్రీధర్ హైదరాబాద్ పోలీసుల ఆశ్రయించిన విషయం గుర్తించాలన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు పోలీసులను వాడుకుంటరని, రామగుండం సీపీ పరిధిలో పని చేసే వాళ్లతో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఇప్పటికే కాటారం,భూపాలపల్లి జిల్లా, రామగుండం సీపీ పరిధిలోని పోలీసులు మమ్మల్ని కేసులతో అణిచివేయలేరని, దుద్దిళ్ల శ్రీధరో తామో తేల్చుకుటామన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తనను తన భార్యను అంతం చేసే దాకా పోరాటం చేస్తూనే ఉంటమన్నారు. ఇప్పటికైనా పోలీసులు జాగ్రత్తగా ఉండాలని, రాజ్యాంగాన్ని అనుసరించి పని చేయాలని, ఖాకీ యూనీఫాం రక్షిస్తూ ప్రజలకు ఒక నమ్మకం కల్గించి గౌరవించేలా పని చేయాలని ఆయన హితవు పలికారు.

బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే శంకరగిరి మాన్యాలే...మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బీఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులకు శంకరగిరి మాన్యాలు తప్పవని,జీవితంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ని నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలు కన్నెర్ర జేస్తారని ఆయన అన్నారు. రామగుండం సీపీ పరిదిలోని సీఐలు,ఎస్సైలు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్నట్లు అర్థం అవుతోందని అన్నారు. ఆనాడు పూదరి సత్యనారాయణగౌడ్ పై పెట్టిన కేసును జడ్జి రిజెక్ట్ చేశారంటే పోలీసులు అవమానపడాలని ఆయన అన్నారు. శ్రీధర్‌బాబు, మక్కాన్ సింగ్ చెప్పారని పని చేస్తే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పని చేయాల్సి ఉంటుందని గమనించాన్నారు. రామగుండం సీపీ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయలని బోర్డులు పెట్టే పరిస్థితి తీసుకురావద్దని, ఇక్కడి పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేసేలా సీపీ ఆదేశాలు జారీ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# 11 కోట్ల విద్యుత్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి శంకుస్థాపన...

- కనురెప్ప పాటు కరెంట్ పోకుండా సబ్ స్టేషన్లు..స్టోరేజ్ గోడౌన్స్ ఏర్పాటు.
- త్వరలోనే కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల 'ఇందిరమ్మ కుటుంబ భీమా'.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.







యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 09యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజు రూ. 11 కోట్ల విద్యుత్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఎస్పీడీసీఎల్ యాదాద్రి భువనగిరి జిల్లా సర్కిల్ పరిధిలో , భువనగిరి పట్టణంలోని ?5.83 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సర్కిల్ కార్యాలయ భవనాన్ని ఉప ముఖ్యమంత్రి మంగళవారం రోజు ప్రారంభించారు. భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో ?2.67 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను కూడా ఈ సర్కిల్ కార్యాలయం నుంచే రిమోట్ ద్వారా ప్రారంభించారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల రైతులకు నాణ్యమైన విద్యుత్ అంది లబ్ధి చేకూరుతుందన్నారు. భువనగిరి మండలం హన్మ పురం గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదురుగా ?2.03 కోట్లతో నిర్మించ నున్న 'స్టోర్ కాంప్లెక్స్'కు , అలాగే వలిగొండ మండలం నర్సాపూర్ గ్రామంలో ?3.52 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. భువనగిరి సర్కిల్ కార్యా లయంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ప్రజల ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు. ?ఉచిత కరెంట్ ఇవ్వడమే కాదు , క్వాలిటీ పవర్ సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 18,546 మెగావాట్ల రికార్డు స్థాయి పీక్ డిమాండ్ నమోదైనప్పటికీ , కనురెప్ప పాటు కూడా కరెంట్ పోకుండా నిరంతర విద్యుత్తును అందించి ఘనత సాధించిందని కొనియాడారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాల ఇచ్చామన్నారు. రాబోవు రోజుల్లో అత్యధిక వడ్డీ లేని రుణాలను రాష్ట్రంలోని మహిళలందరికీ అందిస్తామన్నారు .మహిళా సంఘాల ద్వారానే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీలో తిప్పేలా విప్లవాత్మక నిర్ణయం ప్రజా ప్రభుత్వం తీసుకున్నదని వివరించారు. రాష్ట్రంలోని పేద కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున రూ. 50-55 విలువైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఘనత ప్రజా పాలన ప్రజా ప్రభుత్వానిదే అని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రమ పద్ధతిలో విడుదల చేస్తున్నామన్నారు. ఇకపై దళారీల ప్రమేయం లేకుండా ఈ నిధులను నేరుగా విద్యార్థుల ఖాతాలకే జమ చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ?ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని ప్రతి వారికి రూ.5 లక్షల చొప్పున అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. ఈ ఏడాది కూడా ప్రతి నియోజక వర్గానికి అదనంగా మరో 2,000 ఇళ్లను కేటాయించ బోతున్నట్లు హామీఇచ్చారు. కోటి 15 లక్షల కుటుంబాలకు 'ఇందిరమ్మ కుటుంబ భీమా' ?దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు కులమతాలతీతంగా ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ. 5 లక్షల ధీమా కల్పించేలా 'ఇందిరమ్మ కుటుంబ భీమా' పథకాన్ని త్వరలోనే ప్రారంభించ బోతున్నామని తెలిపారు. బస్వాపురం భూ నిర్వాసితుల సమస్యలను ప్రస్తావిస్తూ , వారికి నష్ట పరిహారం త్వరగా అందేలా తక్షణ చర్యలు తీసు కుంటానని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ ప్రజలకు , రైతులకు కరెంట్ సమస్య తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నూతన 33/11 సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసుకోవడం జరుగు తుందని , ఇట్టి సబ్ స్టేషన్ లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 5 కోట్ల తోటి నూతన టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ ఆఫీస్ ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విద్యుత్ స్టోరేజ్ గోడౌన్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నందున భువనగిరి లోని స్టోరేజ్ మొత్తం నల్లగొండ స్టోరేజ్ లో చేయాల్సి ఉందన్నే విషయాన్ని గుర్తించి భువనగిరి నియోజక వర్గంలోనే నూతన స్టోర్స్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. దాదాపు 8 సబ్ స్టేషన్ లు త్వరలో ఏర్పాటు చేసు కోవడం జరుగుతుందని, తదనుగుణంగా భువనగిరి లో నిరంతర విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండదన్నారు. గత పాలనలో ఒక్క సబ్ స్టేషన్ కూడా మంజూరు చేయ లేదని , ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 నూతన సబ్ స్టేషన్ లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతులకు అవసరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు , విద్యుత్ కనెక్షన్లు అందించేలా చూడాలని అన్నారు. నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకోవడం భువనగిరి నియోజకవర్గ ప్రజలకు ఒక గొప్ప వరం అని అన్నారు. నూతన సబ్ స్టేషన్ ల ద్వారా విద్యుత్ అంతరాయం ఉండ దన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ పాటిల్ ఐ.ఏ.ఎస్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి , తడక వెంకటేశం , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , ఇతర ప్రజా ప్రతినిధులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## ప్రముఖ న్యాయవాది చన్నగాని మహేష్‌కు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నియామకం.



**హుజూర్‌నగర్, ప్రజావాణి జూన్ 10:**తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ), సూర్యాపేట ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు కీతవారిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవా దృక్పథం కలిగిన ప్రముఖ న్యాయవాది చన్నగాని మహేష్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు.జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు మూడు సంవత్సరాల కాలానికి ఈ నియామకం జరిగినట్లు తెలిపారు.లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా చన్నగాని మహేష్ నిరుపేదలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తులు, కస్టడీలో ఉన్న ఖైదీలు మరియు అర్హులైన నిందితులకు ఉచిత న్యాయ సహాయం అందించనున్నారు.ఈ సందర్భంగా చన్నగాని మహేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ సూర్యాపేట అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు న్యాయం అందేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ నియామకంపై పలువురు న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు శ్రేయోభిలాషులు చన్నగాని మహేష్‌కు అభినందనలు తెలియజేశారు.

## వర్షాకాలానికి ముందస్తు చర్యలు

- పట్టణంలో నీరు నిల్వకుండా ప్రత్యేక ఏర్పాట్లు
- షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 09 :**వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని షాద్‌నగర్ పట్టణంలోని పలు వార్డుల్లో వర్షపు నీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన, రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు అవసరమైన మరమ్మతులు చేపడుతున్నామని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.వర్షాల సమయంలో నీటి నిల్వల వల్ల రాకపోకలకు ఆటంకం కలగకుండా అన్ని వార్డుల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్, జీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీకాళహస్తిలో కుటుంబ సభ్యులతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 09** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రం ఆయిన శ్రీ కాళహస్తి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం రోజు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం , శ్రీ కాళహస్తికి చేరుకున్న బీర్ల అయిలయ్య ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు , అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ సంప్రదాయాలను అను సరించి భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు విప్ ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్యకు ఆలయ అర్చకులు వేదా శీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా విప్ ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని , తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆయన స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఉన్న భక్తులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను ఆప్యాయంగా పలకరించగా , ఆయన కూడా భక్తులతో మమేకమై మాట్లాడారు. తిరుపతి దర్శనం అనంతరం శ్రీ కాళహస్తి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఆయన పేర్కొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలోఆఫీసులో ఎమ్మార్వో డిప్యూటీ లేక విద్యార్థులు రైతులు ఇబ్బందులు పడుతున్నారు

- తహశీల్దార్ ఆఫీస్ వెలవెలపర్మినెంట్ ఎమ్మార్వో, డిప్యూటీ లేక విద్యార్థుల విలవిల
- మున్సిపాలిటీ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో పర్మినెంట్ ఎమ్మార్వో, డిప్యూటీ తహశీల్దార్ లేకపోవడంతో విద్యార్థులు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు



**జమ్మికుంట జూన్ 9 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీ అయినటువంటి అతిపెద్ద మున్సిపాలిటీ కావడం వల్ల జమ్మికుంట తహశీల్దార్ ఆఫీసులో ఎమ్మార్వో. డిప్యూటీ. లేక విద్యార్థులు ఇబ్బందులు. వచ్చిన ఆఫీసర్ కొద్ది రోజుల్లో నే ప్రమోషన్ మీద వెళ్లడం వల్ల ఇక్కడ ఇంచార్జి ఎమ్మార్వో ఉన్న ఇల్లంతకుంట ఎమ్మార్వో తీసుకోవడం వల్ల అటు ఇటు తిరగలేక ఇబ్బందికరంగా మా రింది ఇప్పుడు విద్యార్థులకు కాలేజీలు స్టార్ట్ కావడం వల్ల ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్లకు ఇబ్బందికరంగా అవుతున్నంది వేలాది విద్యార్థులు ఆఫీసు చుట్టూ రోజు తిరుగుతున్నారు ఎమ్మార్వో ఆఫీస్ లో లేకపోవడంతో ఉన్న అధికారుల మీద విద్యార్థులు కోపానికి గురి అవుతున్నారు సరైన టైమ్ కు క్యాస్ట్ ఇన్కమ్. సర్టిఫికెట్లు.ఇవ్వలేకపోతున్నారని జమ్మికుంటకు పర్మినెంట్గా ఎమ్మార్వో లేరని విద్యార్థులు ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఉన్నారు ఉన్నటువంటి అధికారులు ఎమ్మార్వో లేనిది నేనేం చేయాలని సమాధానం చెప్పలేకపోతున్నారు అధికారులు చెబుతున్నారు ఏదిఅప్లై.చేయాలన్నా క్యాస్ట్ ఇన్కమ్ అడుగుతున్నారని ఇన్కమ్ సర్టిఫికెట్లు కావడం లేదు ఏ ఆఫీసుకు వెళ్లిన కానీ అధికారులు ఇన్కమ్ సర్టిఫికెట్ టైం అవుతుండడంతో రోజులు కలుస్తున్నాయని ఎమ్మార్వో డిప్యూటీ తాసిల్దారు కూడా లేకపోవడం జమ్మికుంట ఎంఆర్ఓ ఆఫీస్కు ఏం అవుతుంది.అని ఆశ్చర్యపడుతున్నారు ప్రజలు ఇప్పటికైనా అధికారులను పర్మినెంట్ గా ఉండేట్టు అధికారులను వేయాలని. ఇన్కమ్ సర్టిఫికెట్లు అందించేటట్టు చేయాలని కలెక్టర్ ను వేడుకుంటున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు రోజు వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ కూడా జరుగుతున్నయని అవి సరియైన టైం కాలేకపోతునాయి అని ఇన్చార్జి ఎమ్మార్వో ఇల్లంతకుంటకు జమ్మికుంటకు వచ్చేసరికి సరి అయినటైంకి.ఇవ్వలేకపోతున్నామని అన్నారు

## రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు

- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కరుణగిరి నూతన శాఖ ప్రారంభం







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం....!

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- చెరువుమాదారం డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి








**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసి రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) శాఖను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో డీసీసీబీ బ్యాంకు శాఖ ఉండాలనే ఉద్దేశ్యంతో చెరువు మాదారం గ్రామంలో నూతన సహకార బ్యాంకు శాఖను ప్రారంభించామని తెలిపారు. సహకార బ్యాంకులు రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలందరికీ మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, ఇక్కడ అన్ని విధాలుగా కష్టపడే రైతులు నివసిస్తున్నారని అన్నారు. పాలేరుకు ఉన్న నీటి సౌకర్యం తెలంగాణ రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి లేదని తెలిపారు. నిజాం హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్, కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో నిర్మితమైన నాగార్జునసాగర్, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పూర్తవుతున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు పాలేరు ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలం చేస్తాయని పేర్కొన్నారు.కొండలను దాటుకుంటూ సొరంగాల ద్వారా గోదావరి జలాలు పాలేరు వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపారు. కాలువలు, టన్నెల్ నిర్మాణాలపై గత పాలకులు నిర్ణయాలు తీసుకోకుండా పనులను పెండింగ్‌లో ఉంచారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ డిమాండ్ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుకు అదనంగా 4,800 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు రావాలంటే జూలూరుపాడు టన్నెల్ పూర్తి కావాలని, ఆ పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్ యాతాలకుంట టన్నెల్ పనులు ఇటీవల పూర్తయ్యాయని, జూలూరుపాడు టన్నెల్‌ను కూడా ఏడాది వ్యవధిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గత రెండున్నర సంవత్సరాల కాలంలో రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు లక్ష కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒకే సంవత్సరం లో 20 వేల కోట్ల రుణమాఫీ జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మాత్రమే అది సాధ్యమైందన్నారు. ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ రూ.20 వేల కోట్ల రుణమాఫీ, దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. మొక్కజొన్న, జొన్నల వంటి పంటలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా కొంతమంది రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటలను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు.డీజిల్, యూరియా సరఫరాలో జాతీయ స్థాయిలో సమస్యలు ఎదురైనప్పటికీ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేశామని పేర్కొన్నారు.రైతు సమస్యలను ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నాయని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సమయం వచ్చినప్పుడు ఆశీర్వదించాలని కోరారు.ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశముందని, వర్షపాతం తగ్గే అవకాశాలపై వాతావరణ శాఖ హెచ్చరిస్తోందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపాతం పరిస్థితులను బట్టి ఏ పంటలు సాగు చేయాలో వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇస్తారని, వారికి రైతులు సహకరించాలని కోరారు.ప్రతి గ్రామం, మండలానికి సంబంధించిన వాతావరణ సమాచారాన్ని మొబైల్ యాప్ ద్వారా రైతులకు అందించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. యూరియా, పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అవసరమైన మేరకు సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.భూసార పరీక్షలు చేయించుకుని అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని, అధిక ఎరువుల వినియోగం భూసారాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్‌తో పాటు అధిక ఆదాయం వచ్చే ఇతర పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు.తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజుల్లో పాలేరు ప్రాంతంలో ఎకరం భూమి రూ.50 వేలకే లభించేదని, ప్రస్తుతం రూ.50 లక్షలకు తక్కువ ధర ఎక్కడా లేదని తెలిపారు. ఒకప్పుడు పేదరికానికి ప్రతీకగా ఉన్న పాలేరు నేడు సంపన్న నియోజక వర్గంగా మారిందని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పూర్తి చేసుకుంటామని తెలిపారు.రైతుల భద్రత, రహదారుల పరిరక్షణ దృష్ట్యా కేజీ వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడపరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతంలో సహకార బ్యాంకులు కేవలం రైతులకు మాత్రమే పరిమితమనే అభిప్రాయం ప్రజల్లో ఉండేదని అన్నారు. ప్రస్తుతం ప్రతి ప్రధాన మండల కేంద్రంలో కొత్త శాఖలను ఏర్పాటు చేస్తూ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. కమర్షియల్ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులతో పోటీగా సహకార బ్యాంకులు కూడా ఆధునిక సేవలు అందిస్తున్నాయని చెప్పారు.ఉమ్మడి రాష్ట్రం నుంచే సహకార రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఈ మార్పు సాధ్యమైందని అన్నారు. పాలేరు నియోజక వర్గ పరిధిలో రెండో డీసీసీబీ శాఖ ప్రారంభించడం సంతోషకరమని, దీనికి సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ధన్యవాదాలు తెలిపారు.ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం డీసీసీబీ 54వ శాఖను ప్రారంభించడం సంతోషకర మన్నారు. గ్రామీణ ప్రజలు, రైతులకు ఈ బ్యాంకు సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. శాఖ విస్తరణకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం డీసీసీబీ రూ.5 కోట్ల లాభాలను నమోదు చేసిందని తెలిపారు. బ్యాంకు అభివృద్ధి ఇదే విధంగా కొనసాగి మరింత మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని ఆకాంక్షించారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి సిఈఓ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, డిసిఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పై బహిరంగ చర్చలకు సిద్ధమేనా



**కోదాడ, జూన్ 9/ ప్రజావాణి** కోదాడ, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, రాజకీయ అక్కసుతో చేసిన వ్యాఖ్యలేనని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు మైలిశెట్టి భాస్కర్ రాయపూడి అనుచరులు తీవ్రంగా ఖండించారు. కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతుండటాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే తన మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగంగా నిరూపించాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లేదా అధికారులకు ముడుపులు అందుతున్నాయని ఆరోపించడం సులభమేనని, అయితే ఎవరైనా అధికారి ముడుపులు ఇచ్చినట్లు ఆధారాలతో నిరూపించగలరా అని ప్రశ్నించారు. ముడుపులు ఇచ్చిన అధికారి ఎవరో ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు."దొంగే దొంగ అన్న చందంగా" మాజీ ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆయన హయాంలోనే అవినీతి, అక్రమ వసూళ్లు జరిగాయనే ఆరోపణలు అప్పట్లో పత్రికల్లో వచ్చాయని గుర్తు చేశారు. అధికారుల నుంచి అక్రమ వసూళ్లు జరిగాయంటూ అప్పట్లో అనేక కథనాలు వెలువడ్డాయని, వాటిపై ప్రజల్లో తీవ్ర చర్చ జరిగిందని పేర్కొన్నారు.అధికారం కోల్పోయిన తర్వాత ప్రజలు తిరస్కరించిన వాస్తవాన్ని అంగీకరించకుండా ప్రస్తుత ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే అవినీతిని, నియంతృత్వ ధోరణిని ప్రజలు భరించలేకనే ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని వ్యాఖ్యానించారు. గతంలో కోదాడలో ప్రతి వ్యవహారంపై తన ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం జరిగేదని, ప్రస్తుతం మాత్రం ప్రజాస్వామ్య వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ పని స్వేచ్ఛగా చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని, అయినప్పటికీ వాటిని విస్మరించి రాజకీయ విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి నాయకులపై ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. కోదాడలో ఒక్క పైసా లంచం తీసుకున్నట్లు నిరూపించగలిగితే ప్రజల ముందుకు రావాలని సవాల్ చేశారు.నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు మానుకుని వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తే మరోసారి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

కోదాడ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, రాజకీయ ఆరోపణల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై అవసరమైతే బహిరంగ చర్చకు సిద్ధమని, కానీ ఆ చర్చ వాస్తవాలు, ఆధారాలపైనే జరగాలని స్పష్టం చేశారు.

# ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపిస్తాం...!

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పాలేరు నియోజకవర్గంలో 14 క్లస్టర్లలో 24,900 దరఖాస్తుల స్వీకరణ
- ప్రజా దర్బార్ కార్యక్రమంపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజాదర్బార్ లో దరఖాస్తు ఇచ్చిన ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి పాలేరు నియోజకవర్గంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంపై మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారని చెప్పారు. జూన్ 12తో ఈ కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు.

పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని చేపట్టామని, నియోజక వర్గంలోని మండలాలను మూడు క్లస్టర్ల చొప్పున విభజించి మొత్తం 14 క్లస్టర్లలో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో తాను స్వయంగా పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నానని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా మొత్తం 24,900 దరఖాస్తులు అందాయని మంత్రి తెలిపారు. వీటిలో 11 వేల దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లకు, 5,200 దరఖాస్తులు ఆసరా పెన్షన్ లకు, 4,300 దరఖాస్తులు భూ సమస్యలకు సంబంధించినవని చెప్పారు. భూ సమస్యల విషయంలో గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చిన సమయంలో సాదా బైనామా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటిని ధరణి చట్టంలో పొందుపరచక పోవడంతో సమస్యలు పరిష్కారం కాలేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉపయోగపడే విధంగా భూ భారతి చట్టంలో సాదాబైనామాను చేర్చామని తెలిపారు. సాదాబైనామా అంశంపై హైకోర్టులో ఉన్న కేసును పరిష్కరించి రైతులకు ఊరట కల్పించామని చెప్పారు. మొదట సాదా బైనామా పరిష్కారంలో భూమి విక్రయించిన వ్యక్తి అనుమతి తప్పనిసరి అనే నిబంధనను చేర్చామని, అయితే రైతుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన సూచనల మేరకు ఆ నిబంధనను సవరించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల్లో ఇప్పటికే 5.5 లక్షల దరఖాస్తులకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. మిగిలిన దరఖాస్తులకు మరో 15 రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని, 30 రోజుల నోటీసు గడువు పూర్తయిన అనంతరం అర్హులైన వారందరికీ పట్టాదారు హక్కులు కల్పిస్తామని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల్లో సుమారు 2,300 సాదాబైనామా దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. మిగిలిన వాటిలో భూమి ఉన్నా పట్టా లేకపోవడం, పట్టాదారు పాస్‌బుక్‌లు లేకపోవడం, సర్వే సమస్యలు వంటి అంశాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో సమగ్ర భూ సర్వే చేపడుతోందని, క్షేత్ర స్థాయిలో భూమిని అనుభవిస్తున్న వారికి హక్కులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో భూములు అనుభవిస్తున్నప్పటికీ పట్టాలు లేని రైతుల సమస్యలను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొన్ని సర్వే నంబర్లలో కొంత భూమిని ప్రభుత్వం సేకరించిన కారణంగా మొత్తం భూమిపై నిషేధం నమోదైన సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు వచ్చిన 11 వేల దరఖాస్తుల్లో అర్హులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసి రెండవ విడతలో వెంటనే 2 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమాల సందర్భంగా దాదాపు 45 వేల మంది ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నా నని, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకాన్ని ప్రజలు బలంగా వ్యక్తపరిచారని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలను ప్రతిపక్షాలు ప్రస్తావిస్తే ప్రభుత్వం భేషజాలకు పోకుండా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, గత పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు స్వలాభం కోసం ప్రజా ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఉప ఎన్నికలు ఎక్కడ జరిగినా ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తుకు సమాధానం అందిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రజా దర్బార్ దరఖాస్తుల పరిశీలన, సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు అధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు మంత్రి వెల్లడించారు. పూర్తి స్థాయి పారదర్శకతతో దరఖాస్తులన్నింటినీ పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి: ఎంపీడీవో

- చించోల్లీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు వేగం.
- టార్ఫిన్ గుడిసెల్లో జీవనం సాగిస్తున్న 11 మంది నిరుపేద కుటుంబాలకు ప్రత్యేక దృష్టి
- అర్హులందరికీ గృహాలు కల్పించడమే లక్ష్యం : ఎంపీడీవో కుమారీ కే శ్రీనిధి



**బీర్కూర్ :** సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు శాశ్వత గృహ వసతి సౌకర్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని బీర్కర్ మండలంలోని చించోలి గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంగళవారం బీర్కూర్ ఎంపీడీవో కుమారి కే శ్రీనిధి అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి గృహ రహిత కుటుంబాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో పూరి గుడిసెలు, టార్ఫిన్ షీట్ల తో ఏర్పాటుచేసుకొన్న తాత్కాలిక నివాసాల్లో అత్యంత అసౌకర్యాకార పరిస్థితులలో జీవనం సాగిస్తున్న 11మంది నిరుపేద కుటుంబాలను గుర్తించి వారి వివరాలను సేకరించారు. వర్షాకాలం, ఎండాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా శాశ్వత గృహాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. చించోల్లీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమ పురోగతిని కూడా ఆమె సమీక్షించారు. 12 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తికాగా, మరో 12 మందికి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలో నిజమైన అర్హులను గుర్తించి ఒక కుటుంబం కూడా గృహ వసతి లేకుండా ఉండకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు., ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరేలా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని, గృహ రహిత కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. గ్రామంలో అర్హుల ఎంపిక, నిర్మాణాల పురోగతిని, లబ్ధిదారుల పరిస్థితులను ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సచిన్, గ్రామ సర్పంచ్ బస్సోల్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అమ్ముల శేఖర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, అర్హులైన లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

- జూన్ 15 లోగా సీసీటీఎన్ఎస్ 2.0ఈ-సాక్ష్య'లో వివరాల నమోదు పూర్తి కావాలి
- నగల దుకాణాలు బ్యాంకులు లాడ్జీల్లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక నిఘా
- హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసుల పనితీరు భేష్.సీపీ అభినందన









**జమ్మికుంటజూన్ 09 ప్రజావాణి** హుజురాబాద్ ఏసిపి కార్యాలయం లోవార్షిక తనిఖీల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మంగళవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయానికి విచ్చేసిన సీపీకి సాయుధ బలగాలు వందనం సమర్పించాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం కార్యాలయాన్ని, పెండింగ్ కేసులు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు?ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ కీలక ఆదేశాలు మరియు వివరాలను వెల్లడించారు?సాంకేతికత వినియోగం జూన్ 15 గడువు డీజీపీ ఆదేశాల మేరకు పోలీసింగ్‌లో సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని సీపీ స్పష్టం చేశారు. ప్రివెంటివ్ పోలీసింగ్, సీసీటీఎన్ఎస్ 2.0 సిసిటిఎన్ఎస్ 2.0)ఈ-సాక్ష్య యాప్‌లలో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను జూన్ 15 లోగా తప్పనిసరిగా పొందుపరచాలన్నారు. పాత పెండింగ్ కేసుల వివరాలతో పాటు, కొత్తగా నమోదయ్యే కేసుల డేటాను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని కేసుల ఆధారాల సేకరణలో ఈ-సాక్ష్య'ను సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు?భద్రతా ప్రమాణాల సమీక్ష నోటీసుల జారీ గత నెలలో కరీంనగర్ పీఎంజే నగల షోరూంలో జరిగిన దారిదోపిడీ ఘటనను దృష్టిలో ఉంచుకుని కమిషనరేట్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. జిల్లా మరియు మండల స్థాయిల్లోని నగల దుకాణాలు బ్యాంకులులాడ్జీలు హోటళ్లలో భద్రతా ప్రమాణాలను సమీక్షించి సీసీ కెమెరాల ఏర్పాటుపై స్పష్టమైన నిబంధనలు జారీ చేశామని తెలిపారు భద్రతా లోపాలు ఉన్న యాజమాన్యాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు?నేరాల నియంత్రణ బేసిక్ పోలీసింగ్ వలస కార్మికుల డేటా: నేపాలీలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు, ఇతర వ్యక్తుల పూర్తి వివరాలతో కూడిన రికార్డులను కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో మైంటైన్ చేస్తున్నట్లు తెలిపారు?కార్డన్ అండ్ సెర్చ్ బేసిక్ పోలీసింగ్‌లో భాగంగా అనుమానాస్పద ప్రాంతాలు రైల్వే స్టేషన్లు హోటళ్లు లాడ్జీలలో తనిఖీలు వాహన తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. పాత నేరస్థులపై నిరంతర నిఘా ఉంచినట్లు చెప్పారు?మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం: డ్రగ్స్ నిర్మూలనకై నార్కోటిక్స్‌లో శిక్షణ పొందిన ప్రత్యేక పోలీస్ డాగ్స్ (జాగిలాలు) సహాయంతో పాన్ షాపులు హాస్టళ్లు పబ్లిక్ ప్రదేశాలను తనిఖీ చేస్తున్నామన్నారు. డ్రగ్ టెస్ట్ కిట్‌లు అందుబాటులో ఉన్నాయని, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి పట్టుబడితే ఎన్డీపీఎస్ ఎన్ డి పి ఎస్.చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు?మహిళల రక్షణ: మహిళలు విద్యార్థినుల రక్షణ కోసం షీ టీమ్స్.స్నేహిత' కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు అలాగే నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలకు తక్షణమే మరమ్మతులు చేయించి పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు?పోలీస్ సిబ్బందికి అభినందనలుతనిఖీల్లో భాగంగా హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసుల పనితీరు రికార్డుల నిర్వహణ పట్ల సీపీ గౌష్ ఆలం సంతోషం వ్యక్తం చేస్తూ భేష్ అని అభినందించారుఈ సమీక్షలో చర్చించిన అంశాలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో అమలు చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు?ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి ఇన్స్పెక్టర్లు కరుణాకర్ రామకృష్ణ వెంకట్ శ్రీనివాస్ ఎస్సైలు స్వాతి ఆవుల తిరుపతి ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఎప్పుడు ఎంపి డీకే అరుణ

- అంతర్జాతీయ ముడి చమురు తగ్గినప్పుడు పెట్రోల్, డిజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదు
- కొంచం రేపు దీనికి సమాధానం చెప్పండి ఎంపీ
- కొందుర్గ్ బీఆర్ ఎస్ సినియర్ నాయకులు జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 09:** పాలమూరు ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూపులు మాత్రమే మిగిలాయి. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇస్తామని బీజేపీ నాయకులు పలుమార్లు హామీలు ఇచ్చారు. మీరు ఇప్పుడు మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నారు. మరి ఈ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఎప్పుడు తీసుకొస్తారు? దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన గడువు చెప్పగలదా?అలాగే పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రైతులు, ఆటో డ్రైవర్లు, కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కూడా ప్రజలకు ఆ ప్రయోజనం పూర్తిగా ఎందుకు అందడం లేదు? పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు చర్యలు తీసుకుంటుంది?పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా, ప్రజలకు ఇంధన ధరల భారం తగ్గింపు --- ఈ రెండు అంశాలపై మీరు స్పష్టమైన హామీ ఇవ్వాలని కొంధుర్గ్ మండల బిఆర్ ఎస్ పార్టీ తరపున కొరుతున్నాం

# జూన్ 14న టీవైజేఎఫ్ ఆత్మీయ సమ్మేళనం -- ఐడీ కార్డుల పంపిణీ.

**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ :09** టీవైజేఎఫ్ (TYJF) ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 14వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని నేటివ్ ఇండియా టీవీ ఛానల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ చేపట్టనున్నారు. అలాగే సంస్థ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న టీవైజేఎఫ్ సభ్యులు, జర్నలిస్టులు మరియు నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. సమావేశానికి హాజరయ్యే సభ్యులు సమయానికి చేరుకోవాలని సూచించారు

# ది స్కౌట్స్ & గైడ్స్ ఆర్గనైజేషన్‌లో స్కౌట్ మాస్టర్ల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ



**ప్రజావాణి ప్రతినిధి సునీల్ కుమార్ కుమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 09:** జిల్లాలోని వివిధ మండలాల్లో ది స్కౌట్స్ & గైడ్స్ ఆర్గనైజేషన్‌లో స్కౌట్ మాస్టర్ల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కమిషనర్ కుమ్మరి రాజ్ కుమార్ తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ 2026 జూన్ 10వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 2026 జూన్ 16వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు జనకపూర్ మెయిన్ రోడ్, రామ్ మందిర్ సమీపంలోని H.No.1-156/Aలో ఉన్న కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని,వయస్సు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. స్త్రీ,పురుషులు ఇద్దరూ ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000 వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కమిషనర్ కుమ్మరి రాజ్ కుమార్ సూచించారు. మరిన్ని వివరాల కోసం 6300440991 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# జిల్లెల్లలో కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు, ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



**తంగాళపల్లి, జూన్ 9:** తంగాళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో బచ్చేపల్లి తిరుపతి మెమోరియల్ కుట్టు శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో 4వ బ్యాచ్ మహిళల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాలుగు నెలలపాటు కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు, ఉచిత కుట్టు మిషన్లను అందజేశారు. గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధి వైపు నడిపించాలనే లక్ష్యంతో హార్వెస్ట్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కాలేబ్ రాయపాటి ఈ శిక్షణా కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల సాధికారతే కుటుంబ, సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కుట్టు విద్య ద్వారా మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని కుటుంబ ఆదాయానికి తోడ్పడే స్థాయికి ఎదగగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హార్వెస్ట్ కోఆర్డినేటర్ శ్రీధర్ అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ రజిత రమేష్, ఉప సర్పంచ్ కరుణాకర్, సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్, మాజీ సర్పంచ్ మాట్ల మధు, కోడి అంతయ్య, ఎగువమామిడి రమణ రెడ్డి, శ్యాగ దేవేందర్, అసాని శ్రీకాంత్ రెడ్డి, పొన్నాల నర్సింహులు, అబ్బాడి తిరుపతి రెడ్డి, బోల్గం శ్రీనివాస్, మాట్ల శంకర్, చింతమడక అనిల్, బొడ్డు శ్రీధర్, చింతల వెంకటేష్, బోల్గం సతీష్, మిసాల కృష్ణ, రవీందర్ రావు, ఎస్‌డీ అఫ్రోజ్, రషీద్, ఆకారపు రమేష్, పాస్టర్ సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు శిక్షణ పూర్తి చేసిన మహిళలను అభినందించడంతో పాటు హార్వెస్ట్ మినిస్ట్రీస్ నిర్వహిస్తున్న సామాజిక సేవలను ప్రశంసించారు. అలాగే ఉషా రాయపాటి, బచ్చేపల్లి సుమ, ఆరాధ్య, డా. జేన్, డా. ఉమ పాల్గొని శిక్షణ పూర్తి చేసిన మహిళలు తమ నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యం



**చెన్నారావుపేట జూన్ 9 ప్రజావాణి** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) మానుపాటి పాపమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం నెంబర్ వన్ కాలనీ, కోపాకుల చెరువు వద్ద ఉపాధి హామీ కూలీలను కలిసి అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. సర్కారు పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల దుస్తులు, మధ్యాహ్న భోజనం, మరియు రాగిజావ అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల కిషోర్, ఉమాదేవి, ఆఫీస్ సిబ్బంది రాజశేఖర్, సంపత్, యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద సన్నివేశాలు తొలగించాం

## పెద్ది డైరెక్టర్ బుచ్చిబాబు వెల్లడి

’పెద్ది’లో వివాదాస్పదమైన సన్నివేశాలను తొలగించినట్లు దర్శకుడు బుచ్చిబాబు వెల్లడించారు. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ ఇందులోని కొన్ని సన్నివేశాలపై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల క్షమాపణలు చెప్పిన బుచ్చిబాబు ఆయా సన్నివేశాలను తొలగిస్తామని చెప్పారు. వాటిని తొలగించినట్లు తాజాగా తెలిపారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీనిపై వివరణ ఇచ్చారు. ‘చాలా మంది ఇలాంటి మంచి కథలో జాన్వీ కపూర్ ట్రాక్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారు. సినిమాకు ఆ పాత్ర అనవసరమని కామెంట్ చేశారు. నా గత సినిమాతో (ఉప్పెన) పోలిస్తే ’పెద్ది’ కథను నేను పూర్తి భిన్నంగా రాసుకున్నా. కొండల ప్రాంతంలో మారుమూల గ్రామం నుంచి వచ్చిన వ్యక్తి పెద్ది. మొదట అతడిలో మొరటుతనాన్ని చూపించి.. సినిమా చివరిలో దాన్ని సరిదిద్దాలని భావించాను. అతడు పెరిగిన వాతావరణం వల్ల అలా ఉన్నాడని.. అతడు మారడానికి అమ్మాయి ప్రేమ కూడా ఓ కారణం కావాలని ఆమె పాత్రను రాశాను. అయితే, స్క్రీన్‌ప్లేలో కొన్ని సన్నివేశాలు అపార్థానికి దారితీశాయి. దీంతో అందరూ ఆ పాత్రను తప్పుగా అర్థం చేసుకున్నారు. విడుదల అనంతరం



వచ్చిన విమర్శలను మేం పరిగణనలోకి తీసుకున్నాం. ఆ సన్నివేశాలను గుర్తించి సినిమా నుంచి తొలగించాం అని బుచ్చిబాబు వివరించారు. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో పెద్దిగా రామ్ చరణ్ తన నటనతో మెప్పించారు. ఆయనకు జోడీగా జాన్వీకపూర్ అచ్చియమ్మ పాత్రలో కనిపించారు. ఆమె పాత్రను గ్లామర్‌కే పరిమితం చేశారని పరిచయ సన్నివేశాల్లోనూ ఆమెను చూపిన విధానంపై విమర్శలు వచ్చాయి. ఈ వివాదం పక్కన పెడితే జూన్ 4న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకూ రూ.315 కోట్లు రాబట్టింది. అయితే, ఈ సినిమాలో జాన్వీ కపూర్ సీన్స్ తో పాటు సెకండాఫ్ లో కొన్ని పాత్రల ఎండింగ్ సరిగా లేదని కొద్దీ రోజులుగా విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా చిత్ర బృందం ఈ సినిమాలో కొన్ని కీలక మార్పులు చేయబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ’పెద్ది’ సినిమా లెంత్, అలాగే కొన్ని సీన్స్ విషయంలో వస్తున్న మిశ్రమ స్పందనను దృష్టిలో ఉంచుకుని మేకర్స్ కొన్ని సీన్లను డిలీట్ చేసి, మరికొన్ని కొత్త సీన్లను జత చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా సెకండాఫ్ లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ పోషించిన ’గౌరినాయుడు’ ఎ÷–లాష్‌బ్యాక్ సీన్స్‌ను కొన్నింటిని తొలగించనున్నారట. ఈ సీన్స్ సినిమా ఎ÷–లోను కాస్త నెమ్మదించేలా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అభిమానులకు సర్ప్రైజ్ ఇస్తూ రామ్ చరణ్, జగపతి బాబుల మధ్య ఉండే మరికొన్ని కీలకమైన సీన్లను యాడ్ చేయబోతున్నారట. ఈ మార్పులన్నింటినీ పూర్తి చేసిన తర్వాత చిత్ర యూనిట్ ఈ కొత్త వర్షన్‌ను మళ్లీ సెన్సార్ చేసి థియేటర్లలో పాత వర్షన్ ను తీసేసి, ఈ కొత్త వెర్షన్‌ను అప్‌లోడ్ చేయనున్నారు. ఈ సరికొత్త మార్పులతో ఫుట్ ఫాల్స్ పెరుగుతాయని టీమ్ భావిస్తోంది.



# కింగ్ నాగార్జున వందో మూవీ

## సైలెంట్‌గా షూటింగ్ పూర్తి చేస్తున్న చిత్ర బృందం

టాలీవుడ్ కింగ్ నాగార్జున నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. ’కింగ్ 100’, ’లాటరీ కింగ్’ అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ మైల్‌స్టోన్ చిత్రానికి రా.కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా దూసుకుపోతోంది. అంతేకాదు.. షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకున్నట్టుగా టాక్. త్వరలోనే చిత్రీకరణ మొత్తాన్ని పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనుల పై ఫోకస్ చేసేందుకు చిత్ర యూనిట్ ఎ÷–లాన్ చేస్తోందట. మరోవైపు మ్యూజిక్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతోందట. వచ్చే నెలలోనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసే ఆలోచనలో కూడా ఉన్నారట. అంతేకాదు.. అన్ని అనుకున్నట్టుగా జరిగితే ఈ ల్యాండ్‌మార్క్ మూవీని 2026 దసరా పండుగ కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. కానీ, ఇప్పటి వరకు అఫీషియల్ అనౌన్స్మెంట్ మాత్రం రాలేదు. అసలు ఈ సినిమా టైటిల్ ఏంటి? నాగార్జున లుక్ ఎలా ఉంటుంది

# రామ్‌చరణ్ నటన మైండ్ బ్లోయింగ్

## జగపతి బాబు పాత్ర అద్భుతంగా ఉంది

## పెద్దిపై బన్నీ ప్రశంసలు



వివాదాల నడుమ బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతున్న ’పెద్ది’పై ప్రశంసలు కూడా పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి. ఇలాంటి టైమ్ లో అల్లు అర్జున్ చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది. సినిమా విడుదలై ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్న వేళ, స్వయంగా సినిమా చూసిన బన్నీ తన అభిప్రాయాన్ని పంచుకోవడం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. ’పెద్ది’ చూసిన తర్వాత రామ్ చరణ్ నటన గురించి అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు మెగా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. బన్నీ తన పోస్ట్ లో చరణ్ పర్ఫార్మెన్స్ మైండ్ బ్లోయింగ్ గా ఉందని చెప్పారు, అలాగే చెర్రీ పెద్ది పాత్రలో ఇంటెన్స్ గా, సహజంగా, అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్ఫార్మేషన్ తో ఆకట్టుకున్నాడని, డ్యాన్స్ లో కనిపించిన గ్రేస్ అన్నీ కలిసి ఒక పూర్తి స్థాయి నటుడిగా చరణ్ ను మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. ప్రతి అంశంలోనూ చరణ్ అద్భుతంగా రాణించాడని, ప్రస్తుతం అతడికి వస్తున్న ప్రశంసల్లో ప్రతి ఒక్కటి అతడు సంపాదించుకున్నవేనని చెప్పారు. తన సోదరుడి విజయాన్ని చూసి గర్వంగా ఉందని కూడా అల్లు అర్జున్ పేర్కొన్నారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన జగపతి బాబు గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన నటన బలంగా నిలిచిందని చెప్పారు. అలాగే జాన్వీ కపూర్ తో పాటు మిగతా నటీనటులందరికీ అభినందనలు తెలియజేశారు. తెరపై కనిపించే నటీనటులే కాదు, సినిమా కోసం కష్టపడిన టెక్నీషియన్స్, నిర్మాతలు కూడా ప్రశంసలకు అర్హులని చెప్పారు. అయితే అల్లు అర్జున్ పోస్ట్ లో మరో ముఖ్యమైన అంశం దర్శకుడు బుచ్చిబాబు సానాపై చేసిన ప్రశంసలు. ప్రతి పాత్రను ఎలివేట్ చేస్తూనే రామ్ చరణ్ పాత్రను మరింత ఎత్తుకు తీసుకెళ్లినందుకు దర్శకుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పెంపుడు కుక్కను మట్టుపెట్టిన దుర్మార్గుడు

## కన్నీరు పెట్టుకున్న నటి మంజరి ఫడ్నిస్

త్ న

అపార్ట్‌మెంట్‌లో ఉండే ఓ కుక్కను విచక్షణారహితంగా కొట్టి చంపేశారంటూ నటి మంజరి ఫడ్నిస్ ఆవేదన వ్యక్తంచేశారు. 2019లో తమ సొసైటీలో గుర్తుతెలియని వ్యక్తులు ఓ కుక్కని వదిలివెళ్లారని అప్పటినుంచి దాన్ని ’మైకీ’ అని పేరుతో తామే పెంచుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల నుంచి అది కనిపించకపోవడంతో పోస్టర్లు కూడా వేసి వెతికామని.. ఈ క్రమంలో సొసైటీకి చెందిన ఓ వ్యక్తి అత్యంత కిరాతకంగా దాన్ని కొట్టి చంపేశారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలా ఎవరూ జంతుహింసకు పాల్పడకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని మంజరి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆమె విలపిస్తూ మాట్లాడుతున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. భూమి పెడ్నేకర్‌తో పాటు మరికొందరు దీనిపై స్పందించారు. 2004లో ఓ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మంజరి అల్లరి నరేశ్‌తో కలిసి ’సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం’, ’శుభప్రదం’ చిత్రాల్లో నటించారు. అలాగే ఎన్టీఆర్ హీరోగా వచ్చిన ’శక్తి’లో గౌరిగా కనిపించారు.

--------





# దేశ విభజన ఆధారంగా .. బట్వారా 1947

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు ’లాహోర్ 1947’ అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా ’బట్వారా 1947’ గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో ’ఘాయల్’, ’దామిని’, ’ఘాతక్’ వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన ’ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్’ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం.




# ఆయన నటన గురించి మాటల్లో చెప్పలేను: సంయుక్త మీనన్

మలయాళం, తెలుగు చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనతో కలిసి ‘స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్’ చిత్రంలో నటిస్తున్న ఆమె, విజయ్ నటనను ప్రత్యక్షంగా చూడటం ఒక అద్భుతమైన అనుభూతి అని తెలిపారు. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు, తెరపై చూసేదానికంటే భిన్నమైన శక్తిని తీసుకొస్తారని ఆమె అభిప్రాయపడ్డారు.విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం గురించి సంయుక్త మాట్లాడుతూ, “నేను విజయ్ సర్‌కు పెద్ద అభిమానిని. ఆయన నటనను దగ్గర నుంచి చూడటం మాటల్లో చెప్పలేను. ఒక పాత్రలోకి ఆయన మారే తీరు చాలా సహజంగా ఉంటుంది. డైలాగ్స్ చెబుతుంటే, అవి నిజంగా తనలో నుంచే వస్తున్నట్లు అనిపిస్తుంది. ఒక సహనటిగా ఆ ప్రక్రియను చూడటం నాకు దక్కిన అదృష్టం“ అని వివరించారు.

# విడుదలకు రెడీ అవుతున్న అఖిల్ లెనిన్




అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ ’లెనిన్’. ’వినరో భాగ్యము విష్ణుకథ’ ఫేమ్ మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ ఊరమాస్ గ్రామీణ ప్రేమకథా చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. టీజర్, సాంగ్స్ రిలీజ్ అయ్యాక ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ప్రీ–రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ సర్కిల్స్‌లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ బిజినెస్ క్లోజ్ అయినట్లు టాక్. రాయలసీమ మినహాయించి మిగిలిన ఆంధ్ర రీజియన్ థియేట్రికల్ హక్కులు దాదాపు రూ. 9 కోట్ల రేషియోలో క్లోజ్ అయింది. అఖిల్ గత చిత్రం ఏజెంట్ బిగ్గెస్ట్ డిజాస్టరా అయినా కూడా ’లెనిన్’ స్జబెక్ట్ మరియు ప్రోమోస్ లోని మాస్ అప్పీల్ చూసి బయ్యర్లు ఈ స్థాయి మొత్తాన్ని పెట్టడానికి ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో అఖిల్ సరికొత్త రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తుండగా, ఆయనకు జోడీగా క్రేజీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది. థమన్ అందిస్తున్న మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. ఈ సినిమాతో అఖిల్ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కంబ్యాక్ ఇవ్వడం ఖాయమని అక్కినేని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఆంధ్ర ఏరియాలోనే 9 కోట్ల రేషియోలో బిజినెస్ కదా రాయలసీమ మంచి రేట్ వచ్చే అవకాశం ఉంది. ఇక నైజాంలో అన్నపూర్ణ సొంత డిస్ట్రిబ్యూషన్ పైనే రిలీజ్ చేసే అవకాశం ఉంది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com